www.prajadarbar.net

31 YEARS

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G.VENU GOPAL SHARMA

ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది అడ్రస్సుకు తెలుపగలరు

ప్రజాదర్బార్ కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040 - 27201814, 9440391525
Email: prajadarbar94@gmail.com

సంపుటి : 31, సంచిక : 58 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | WEDNESDAY, 11 JUNE 2025 | పేజీలు : 12+8, వెల : రూ.4.00

# ఢిల్లీలోనే మకాం వేసిన సీఎం రేవంత్

**మంత్రులకు శాఖల కేటాయింపులపై కసరత్తు**

**కొందరు మంత్రుల శాఖల మార్పుపైనా చర్చ**

**కెసి వేణుగోపాల్, ఖర్గేలతో సీఎం మంతనాలు**

**పిలుపు రావడంతో హుటాహుటిన ఢిల్లీకి మంత్రి ఉత్తమ్**



**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**

తెలంగాణ మంత్రుల శాఖల్లో భారీ మార్పులకు అవకాశం ఉన్నట్లు సమాచారం. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు శాఖల మార్పులపైన కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే రెండురోజులుగా ఢిల్లీలో మకాం వేసిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఇకపోతే సోమవారం కాంగ్రెస్ కార్యదర్శి కేసీ వేణుగోపాలతో గంటకుపైగా రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి బేటి అయ్యారు. ఖర్గేతో భేటీ తరువాత మంత్రుల శాఖల మార్పులు ఖరారు కానున్నాయి సమాచరం. అలాగే కొత్త మంత్రులకు కూడా శాఖల కేటాయింపు జరుగుతుంది. ఈ క్రమంలో ప్రస్తుతం వివిధ శాఖలను నిర్వహిస్తున్న మంత్రుల శాఖల్లో కూడా మార్పులు చోటు చేసుకుంటాయని ప్రచారం నడుస్తోంది. మంత్రి పదవులే కాదు.. శాఖల కేటాయింపుల్లోనూ ...(మిగతా 4లో)



# ఏజెన్సీ ప్రాంతాల్లోని స్థానికులకే ఉద్యోగాలు

**ఉట్నూరు, ఏటూరు నాగారం ఐటిడిఎల అభివృద్ధికి రూ. 12 కోట్లు**

**గ్రామసభల అనుమతితోనే అటవీ అధికారుల చర్యలు ఉండాలి**

**ఏజెన్సీ ప్రాంత ఎమ్మెల్యేలతో సమీక్షలో మంత్రి సీతక్క**

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**

ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాలు స్థానికులకే దక్కేలాగా జిఓ నెం.3ను పునరుద్ధరించాలన్న పక్రియను ప్రభుత్వం ప్రారంభించిందని మంత్రి సీతక్క తెలిపారు. వెనకబడ్డ ఉట్నూరు, ఏటూరునాగారం ఐటిడిఎల అభివృద్ధికి రూ. 12 కోట్లు- ప్రత్యేకంగా కేటాయించినట్లు వెల్లడించారు. మంగళవారం మంత్రి సీతక్క అధ్యక్షతన మాసబ్ ట్యాంక్ లోని సంక్షేమ భవన్ లో గిరిజన, ఆదివాసి ఎంఎల్ఎల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ కానున్న డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్, ఎంఎల్ఎలు పాయం వెంకటేశ్వర్లు, వెడ్మ బొజ్జు పటేల్, కోవ లక్ష్మి, అనిల్ జాదవ్, ఆదినారాయణ, -ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్, జిసిసి ఛైర్మన్ కోట్నాక్ తిరుపతి, -ట్రైబల్ సెక్రటరీ శరత్, ఎస్టి గురుకుల సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మి, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, జిసిసి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు అనుకూలం

తెలంగాణలో పెట్టుబడులతో షైవా గ్రూప్ భాగస్వామి

రూ. 2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎంవోయూ

ఏడాదిన్నరలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు

ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు

ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**

తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల్లో చూపించే ప్రభుత్వం అని ఐటీ- శాఖా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దని, తెలంగాణకు వచ్చే పెట్టుబడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోందని, తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి షైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుందని తెలిపారు. తెలంగాణలో షైవా గ్రూప్ భాగస్వామిగా మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. షైవా గ్రూప్, టారానిస్ క్యాపిటల్ కలిపి రాష్ట్రంలో రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ...(మిగతా 4లో)



# ఆషాఢ బోనాలకు 20 కోట్లు విడుదల

శాఖల మధ్య సమన్వయంతో ముందుకు సాగాలి

హైదరాబాద్‌కు పేరు తెచ్చేలా బోనాల నిర్వహణ

అధికారులతో మంత్రులు పొన్నం, కొండా సురేఖల సమీక్ష

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**

నగరంలో ప్రసిద్ధి చెందిన ఆషాఢ పండుగ బోనాల ఉత్సవాలు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో బోనాల ఉత్సవాలపై మంగళవారం అన్ని విభాగాల అధికారులతో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్లఉ సమీక్షించారు. బోనాల పండుగ కోసం ప్రభుత్వం రూ. 20 కోట్లు కేటాయించిందని మంత్రి తెలిపారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా గత ఏడాది బోనాల పండుగ జరుపుకున్నామని, ఒకటి రెండు చోట్ల ఇబ్బందులు తలెత్తాయని.. ఈ సారి ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు. వీఐపీ మూమెంట్‌లో తొక్కిసలాటలు జరుగుతున్నాయని, అవి జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు- చెప్పారు. జోగినీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. గతంలో జరిగిన దానికంటే ఇంకా మంచిగా బోనాల ఉత్సవాలు జరపాలని అనుకుంటున్నామని మంత్రి కొండా ...(మిగతా 4లో)

# బస్ పాస్ ధరల పెంపుపై నిరసన

బస్ భవన్ ముట్టడికి కవిత యత్నం

రోడ్డుపై బైఠాయించడంతో అరెస్ట్

బస్ భవన్ ఎదుట బిఆర్ఎస్‌వి మెరుపు ధర్నా



**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**

తెలంగాణ జాగృతి నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు. పెంచిన బస్ పాస్ ధరలను వెంటనే తగ్గించాలంటూ తెలంగాణ జాగృతి కార్యకర్తలతో కలిసి మంగళవారం బస్ భవన్‌ను ముట్టడించేందుకు కవిత ప్రయత్నించారు. ఆ క్రమంలో ఆమె ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆమె రోడ్డుపై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఈ మేరకు కవిత, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. కవిత ధర్నాతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దీంతో కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను చంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డగోలుగా దోచుకుంటోందని.. విద్యార్థులు, ప్రజలపై తీవ్ర భారం పడుతోందని ఈ సందర్భంగా కవిత ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రాయణ గుట్ట పోలీస్ స్టేషన్‌కు కవితను తరలించడంతో జాగృతి కార్యకర్తలు సైతం భారీగా పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అన్ని రకాల బస్ పాస్ ఛార్జీలను టీజీఎస్ఆర్టీసీ పెంచింది. ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌తోపాటు- మెట్రో డీలక్స్ ఛార్జీలనూ పెంచేసింది. మరోవైపు పెంచిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలని ...(మిగతా 4లో)

# 11 ఏళ్లలో అవినీతి రహిత సమర్థ పాలన

**అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం**

**ప్రపంచ దేశాలు భారత్ వైపు చూసేలా చేసిన మోడీ**

**11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకం విడుదల**

**కార్యక్రమంలో మాట్లాడిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



**విజయవాడ, ప్రజాదర్బార్ :**

మోదీ నాయకత్వంలో.. ఈ 11సంవత్సరాలలో దేశంలోని అన్ని రంగాలు అభివృద్ధి పథంలో ముందుకి దూసుకెళుతున్నాయని భారత ప్రధాని నరేంద్ర మోదీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశంసల జల్లులు కురిపించారు. దేశ ప్రజల కోసం ఆయన అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించారని అన్నారు. విజయవాడ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దేశంలో బీజేపీ ప్రభుత్వం సాధించిన విజయాలను మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాల్లో భారతదేశం అనేక రంగాల్లో అసాధారణ పురోగతి సాధించిందని స్పష్టం చేశారు.' ఒక్క రూపాయి అవినీతి జరిగిందని ఏ రాజకీయ ...(మిగతా 4లో)

# జనమా... ప్రభంజనమా...!

## కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నల్లపు దుర్గాప్రసాద్ నియామకం పట్ల హర్షం



Phone (O) : 011-23019320
011-23019080
E-mail : kcvenugopal.org@gmail.com
kcvenugopal.in@gmail.com
Website : www.inc.in

ALL INDIA CONGRESS COMMITTEE

K.C. VENUGOPAL, M.P.
General Secretary

24, AKBAR ROAD,
NEW DELHI-110 011

June 09, 2025

PRESS RELEASE

Hon'ble Congress President has approved the proposal for the appointment of Vice Presidents and General Secretaries of the Telangana Pradesh Congress Committee, as enclosed, with immediate effect.

(K. C. Venugopal)

61.Shri Uppala Srinivas Guptha
62.Shri Gaddam Chandrasekhar Reddy
63.Shri G. Nagabhushanam
64.Shri Upender Reddy
65.Shri Dharma Rao
66.Shri Nuthi Satyanarayana Goud
67.Shri Durga Prasad
68.Dr. C. Venkata Govind Rao
69.Shri Pendli Sreenivasulu Reddy.

**చర్ల /భద్రాద్రి కొత్తగూడెం జూన్ ప్రజా దర్బార్**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యద ర్శిగా నల్లపు దుర్గాప్రసాద్ ను నియమించడం పట్ల చర్ల మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభి మానులు హర్షం వ్యక్తంచేశారు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియ మితులై మొదటిసారిగా భద్రాద్రి కొత్త గూడెం జిల్లా చర్ల మండలానికి విచ్చేసిన నల్లపు దుర్గా ప్రసాద్ ను చర్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున వచ్చి స్వీట్లు తిని పించి శాలు కప్పి పూల బొక్కెలు అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు లుగా ఎన్నో సేవలు అదించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియనితు లైన నల్లపు దుర్గాప్రసాద్ ని మండల ప్రజలు అభిమానులు అర్షాద్వానులు వ్యక్తం చేశారు. మరి ముందు ముందు భవిష్యత్తులో ఎంతో ఎత్తుకు ఎదిగి ఎన్నో పదవులను అధిరోహిం చాలని ఆకాంక్షిస్తూ చర్ల మండల ప్రజానీకానికి అండగా ఉండాలని అభినందించారు.

## విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి





**నిజాంసాగర్ (జుక్కల్) జూన్ 10, ప్రజాదర్బార్:**

విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని జిల్లా వెల్ఫేర్ అధికారి అయినా నిజాంసాగర్ మండల ప్రత్యేక అధికారి ప్రమీల అన్నారు. మంగళవారం మండలంలోని అచ్చంపేట్ గ్రామములో గల ఎస్ సి బాలుర వసతి గృహం,సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కస్తూరిబా గాంధీ బాలికలవిద్యాలయంను స్థానిక ఎంపీడీఓ గంగాధర్ తో కలిసి ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా తరగతి గదులు,వసతి గృహ పరిసరాలను పరిశీలించారు. తర్వాత మరుగుదొడ్లు, వంటశాల పరిశీలించి ప్రిన్సిపాల్ లకు తగు సూచనలు చేశారు. పాఠశాలలు ప్రారంభమయ్యే లోగా వసతి గృహాలు శుభ్రం చేసి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వసతి గృహాల పరిసరాలు పిచ్చి మొక్కలను తొలగించాలని శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలన్నారు. హాస్టల్లో ప్రస్తుతం ఉన్న స్టాక్ ను పరిశీలించారు. వంట చేసేటప్పుడు జాగ్రత్తగా వంట చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం చేసినట్లయితే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .అధికారుల వెంట ప్రిన్సిపాల్ జనార్ధన్, పంచాయతీ కార్యదర్శి తుకారాం,సిఆర్పి వరలక్ష్మి, అంగన్ వాడి టీచర్లు బంగ్లా రోజా,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

**రేపటి నుంచి అంగన్ వాడి కేంద్రంలో ఎగ్ బిర్యాని ప్రారంభం**

నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ గ్రామంలో గల అంగన్ వాడి కేంద్రాన్ని మంగళవారం జిల్లావెల్ఫేర్ అధికారిణి ప్రమీల ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్ వాడి కేంద్రంలో రికార్డులు,స్టాక్ ను పరిశీలించారు .అమ్మ బాట- అంగన్ వాడి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని అంగన్ వాడి కేంద్రాలలో బుధవారం నుంచి చిన్నారులకు ఎగ్ బిర్యాని కార్యక్రమాన్ని ప్రారంభించాలని అంగన్ వాడి టీచర్లకు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారంగా చిన్నారులకు వండి పెట్టాలన్నారు.



## తెలంగాణ విజన్‌కు మద్దతుగా నగరంలో తయారీ కేంద్రం

**హైదరాబాద్, జూన్ 10 (ప్రజా దర్బార్) :**




తెలంగాణ విజన్‌కు మద్దతుగా విస్తృత ఉపాధి అవకాశాలను కలిగిస్తూ పరిశ్రమల కోసం 2 లక్షల యూనిట్ల వార్షిక ఉత్పత్తి సామర్థ్యంతో మహేశ్వరంలో తన అత్యాధునిక తయారీ కేంద్రాన్ని విస్తరిస్తున్నట్లు హైదరాబాద్‌కు చెందిన ఈవీ స్టార్టప్ క్వాంటం ఎనర్జీ ఎండీ చక్రవర్తి చుక్కపల్లి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ నగరంలో ఈవి ద్విచక్ర వాహనాలకు పెరుగుతున్న డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని తయారీ కేంద్రాన్ని నెలకొల్పుతున్నట్లు చెప్పారు.

**తెలంగాణ పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు ఘన స్వాగతం**

**ఊహించని రీతిలో కాంగ్రెస్ శ్రేణుల స్వాగత, సత్కారాలు**

**డప్పుల దరువులు..కార్యకర్తల చిందులు**

**ర్యాలీలో హోరెత్తిన కాంగ్రెస్ నినాదాలు**

**నందిగామ నుంచి షాద్ నగర్ వరకు గంటన్నర పాటు కొనసాగిన ర్యాలీ**

**గజమాలలు.. మంగళ హారతులతో స్వాగతాలు**

**వేల సంఖ్యలో హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు**





**కొత్తూరు, జూన్ 10 (ప్రజా దర్బార్):**

మూడు రంగుల జెండా పట్టి సింగ మోలే కదిలినాడు..మన రేవంత్ అన్న అంటు ఒక వైపు మరో వైపు వచ్చిండు సుడరో మన వీర్లపల్లి శంకరన్న అంటు పాటల మధ్య కార్యకర్తల ఉల్లాసంతో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ స్వాగతం మంగళవారం ఊహించని రీతిలో జరిగింది.జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ షాద్ నగర్ పట్టణ కేంద్రంలో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ పిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు నందిగామ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పిసిసి చీఫ్ నందిగామ కు చేరుకోగానే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పుష్పగుచ్ఛం అందజేసి శాలువ కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా అభిమానులు టపాకాయలు కాలుస్తూ క్రేన్ సాయంతో భారీ గజమాలను వేశారు. స్వాగతించిన వారిలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు మామిడి శ్యాంసుందర్ రెడ్డి, తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కాంగ్రెస్ ప్రముఖులు కాశీనాథ్ రెడ్డి,జిల్లెల్ల రా%శీ%రెడ్డి, కొత్తూరు మాజీ ఎంపీపీ మంచన్నపల్లి శివశంకర్ గౌడ్,కొత్తూరు, నందిగామ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొంగళ్ళ హరినాథ్ రెడ్డి, జంగ నరసింహులు, నియోజకవర్గ ముఖ్య నేతలు వున్నారు.



**జనమా.. ప్రభంజనమా..**

టిపిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ ఘన స్వాగతం పలికేందుకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో హాజరు కావడంతో జనమా.. ప్రభంజనమా అన్న రీతిలో నందిగామ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులతో ప్రజలతో స్పష్టంగా కనిపించింది.

**ఊహించని రీతిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల స్వాగత సత్కారాలు**

నందిగామ మండల కేంద్రానికి చేరుకున్న టిపిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ కు షాద్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఊహించని రీతిలో స్వాగత సత్కారాలు పలికారు. మహేష్ గౌడ్ కు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పుష్పగుచ్ఛం సమర్పించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి తోపాటు పార్టీ ముఖ్య నేతలు ఆయనను సన్మానించారు. మహేష్ గౌడ్ ను సన్మానించేందుకు నియోజకవర్గ నాయకులు పోటీ పడ్డారు.

**డప్పుల దరువులు... కార్యకర్తల చిందులు**

మహేష్ గౌడ్ స్వాగతం పలికేందుకు భారీ సంఖ్యలో కార్యకర్తలు. అభిమానులు నందిగామ మండల కేంద్రానికి చేరుకున్నారు. డప్పుల దరువులో కార్యకర్తలు చిందులు వేస్తూ ఉల్లాసంగా నృత్యాలు చేశారు.

**గంటన్నర పాటు కొనసాగిన కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ**

నందిగామ నుంచి షాద్ నగర్ వరకు కొనసాగిన ర్యాలీ గంటన్నర పాటు కొనసాగింది. వందలాది వాహనాలు ముందుకు వెళుతూ టిపిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ కు స్వాగతం పలుకుతుండగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు జై కాంగ్రెస్,, జై జై కాంగ్రెస్ అంటూ నినాదాలతో, టపాకాయల చప్పుళ్ళతో హోరెత్తిపోయింది.

**గజమాలలు.. మంగళహారతులతో స్వాగతం**

టిపిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ క్రేన్లతో గజమాలలు వేస్తూ అడగడుగునా స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు.



**వేల సంఖ్యలు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు**

టిపిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ స్వాగతం పలికేందుకు నియోజక వర్గంలోని అన్ని మండలాల నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కదన రంగానికి కదులుతున్న సైనికుల మాదిరిగా స్పష్టంగా కనిపించింది.

# రెండు గ్రామాల మధ్య కొక్కెర కుంట బ్రిడ్జి నిర్మాణం జాప్యం

**ప్రయాణికుల తీవ్ర ఇబ్బందులు**

**కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం..**

**కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక**



**ప్రజాదర్బార్, మానకొండూరు, ఆర్ సి :**

కరీంనగర్ జిల్లా, జమ్మికుంట & కరీంనగర్ మార్గమధ్యంలోని వినవంక మండలం మామిడాలపల్లి %డ% మానకొండూరు మండలం పచ్చునూర్ రెండు మండలాల పరిధిలోని రెండు గ్రామాల మధ్య గల కొక్కెర కుంట బ్రిడ్జి నిర్మాణం ఏళ్లు గడిచినా పూర్తికాకపోవడంపై ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత టిఆర్ఎస్ (ప్రస్తుత బిఆర్ఎస్) ప్రభుత్వ హయాంలో మంజూరైన ఈ బ్రిడ్జి నిర్మాణం నిధులు మంజూరైనప్పటికీ, అసంపూర్తిగా వదిలేయడంపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే ఈ మార్గంలో బ్రిడ్జి నిర్మాణం పూర్తికాకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, సమయం వృధా అవుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై స్పందించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి తిరుమలేష్, వంగ రమేష్, బ్రిడ్జి నిర్మాణ పనుల జాప్యానికి కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే కారణమని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయకపోతే, కాంట్రాక్టర్లపై ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం" అని తాళ్లపల్లి తిరుమలేష్ హెచ్చరించారు. వంగ రమేష్ మాట్లాడుతూ, "ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. నిర్లక్ష్యం వహించే కాంట్రాక్టర్లను ఉపేక్షించేది లేదు" అని స్పష్టం చేశారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ వెంటనే స్పందించి, బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేసి, ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని స్థానికులు, నాయకులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.





# సంపాదకీయం

## అక్షర సంకల్పానికి తూట్లు !

ప్రతి ఆవాసంలోనూ స్కూలు పెట్టి పిల్లలకు విద్యను చేరువ చేయాలన్న సంకల్పంతో ఏర్పాటు చేసిన ఏకోపాధ్యా పాఠశాలలు కనుమరుగు అయ్యాయి. ప్రభుత్వ పాఠశాలలను ఓ క్రమపద్ధతిలో ప్రైవేట్ పాఠశాలలు మింగేశాయి. దీంతో మారుమూల గ్రామాల ప్రజలకు ప్రైవేట్ స్కూళ్లు దిక్కయ్యాయి. వారు మెల్లగా గ్రామాలకు బస్సులను పెట్టి, మండల కేంద్రాల్లో స్కూళ్లు పెట్టి, అందమైన బొమ్మలు చూపి ముగ్గులోకి దించుతూ వచ్చారు. ఇలాగత దశాబ్దకాలంగా ప్రైవేట్ స్కూళ్ల విజృంభణతో ప్రభుత్వ పాఠశాల లు కనుమరుగు అయ్యాయి. ఉమ్మడి ఎపిలో ఇలా అనేక స్కూళ్లు మూతపడ్డాయి. రాష్ట్ర విభజన తరవాత కూడా పాలకులు ఇదే ధోరణి అవలంబించడంతో అనేక పాఠశాలలు మూతపడ్డాయి. డిఎస్సీల గొడవ, జీతాల గొడవ లాంటివి లేకుండా చేసే కుట్రలో భాగంగా అనేక స్కూళ్లను మూసేశారు. ఘనత వహించిన తెలంగాణలో కెసిఆర్ సర్కార్ ఈ విషయంలో వడివడిగా అడుగులు వేసింది. అందుకే విద్యారంగంలో తీసుకున్న చర్యలు క్షేత్రస్థాయిలో ఎలాంటి ప్రభావం చూపలేదు. పేదలకు విద్య అందించాలన్న ఆలోచన లేకుండా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకున్నాయి. ఇంగ్లీష్ మీడియం ఆశ చూపి స్కూళ్ల విలీనంతో చిన్నపిల్లలు తమ సమీప స్కూళ్లకు వెళ్లే అవకాశం కోల్పోయేలా చేసిన ఘనతను నాటి సిఎం జగన్ సాధించారు. ఒకప్పుడు విద్యను గ్రామస్థాయికి తీసుకుని వెళ్లాలన్న సంకల్పంతో ఏకోపాధ్యాయ పాఠశాలలను ప్రారంభించారు. చిన్న గ్రామానికి కూడా స్కూలు ఉండాలన్న సంకల్పం వచ్చింది. అక్కడ ఒక్కరే టీచర్‌ను నియమించి నడిపించారు. దీంతో అనేక గ్రామాల్లో ఏకోపాధ్యాయ స్కూళ్లు ఏర్పడ్డాయి. తల్లిదండ్రులు తమపిల్లలను ఉన్న ఊర్లోని స్కూలుకు పంపడం వల్ల అక్షరజ్ఞానం వచ్చింది. ఇది అక్షరాస్యతకు తోడ్పడింది. అక్షరాస్యతను పెంచే క్రమంలో ఇదో విప్లవాత్మక చర్యగా చూడాలి. ఈ లక్ష్యం దెబ్బతినకుండా ప్రభుత్వాలు మరింత పకడ్బందీగా విద్యావ్యవస్థను అమలు చేయాల్సింది పోయి వాటిని మూతేశారు. ప్రభుత్వాలు జీతాల భారం తగ్గించుకునే క్రమంలో స్కూళ్ల విలీనం చర్యలకు పూనుకున్నాయి. దీనివల్ల సామాన్యులకు ప్రభుత్వ విద్య దూరం అయ్యింది. ఇది కూడా కార్పోరేట్ కుట్రలో భాగమే అని చెప్పాలి. వారు వెనకవుండి ఆడించిన కారణంగానే ప్రభుత్వాలు ఈ చర్యలకు దిగాయి. ఈ సమస్యను అర్థం చేసుకోకుండా ప్రాథమిక పాఠశాలలను.. ప్రాథమి కోన్నత, ఉన్నత విద్యాపాఠశాలల్లో విలీనం చేసారు. గతంలో పాలించిన జగన్ నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర నిరసన వ్యక్తం అయ్యింది. మా పాఠశాలను వేరే పాఠశాలలో విలీనం చేయవద్దంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చేశారు. నిజానికి ప్రతి గ్రామానికి పాఠశాల ఉండాలన్న సంకల్పం దెబ్బతనికుండా చూడాల్సిన ప్రభుత్వం విలీనం పేరుతో ఇలా చేయడంతో సామాన్యులకు విద్యను దూరం చేశారు. అలాగే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే తంతు కొనసాగింది. ఇలా వందలాది పాఠశాలలను మూసివేశారు. ఇదంతా కుట్రపూరితంగా జరిగిన కార్యక్రమంగా గుర్తించాలి. దీంతో ప్రైవేట్ విద్యా సంస్థలు తమ విస్తరణకు అవకాశంగా తీసుకున్నాయి. గ్రామాలకు బస్సులను నడుపుతూ, మండల కేంద్రాల్లో స్కూళ్లను పెడుతూ, వాటిని పెంచుకుంటూ వచ్చారు. దీంతో విధిలేక తల్లిదండ్రులు ఇంటిముందుకు వచ్చే బస్సులో తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లకు పంపుతున్నారు. దీంతో వారిపై ఆర్థికభారం పడుతోంది. అనివార్యంగా ఇప్పుడు గ్రామాల్లో ప్రజలు తమ పిల్లను ప్రైవేట్ స్కూల్లకు బలిచేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం పెట్టాలన్న సంకల్పం మంచిదే అయినా గ్రామాలకు పాఠశాలలను దూరం చేయడం మాత్రం సరికాదు. ప్రాథమిక పాఠశాలలను విలీనం చేయడం

ద్వారా తమ పిల్లలు బడులకు దూరమవుతారంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్న తీరు ప్రభుత్వం వెంటనే గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. సంస్కరణల పేరుతో పాఠశాలలను మూసివేస్తామంటే ఎలాగని గతంలోనే ఎపి హైకోర్టు నిలదీసింది. జాతీయ విద్యావిధానమంటూ విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ఎలా చేపడతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. విద్యాహక్కు చట్టం మేరకు విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తిని పాటిస్తున్నట్లు కనిపించడం లేదని కూడా హైకోర్టు అభిప్రాయ పడింది. ప్రాథమిక విద్య మాతృభాషలోనే ఉండాలని విద్యా హక్కు చట్టం చెబుతోంది. సర్కారు చర్యలు విద్యా వ్యవస్థను బలపరిచేలా ఉండాలే కానీ నిర్వీర్యం చేసేలా ఉండకూడదని పాలకులగుర్తించడం లేదు. నూతన విద్యా విధానం అమలు పేరుతో పాఠశాల విద్య దెబ్బతినకుండా, పిల్లలకు పాఠశాలలు దూరం కాకుండా చూసుకోవాలి. పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ద్వారా స్కూళ్ల సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేయరాదు. స్కూళ్లను పెంచి, సౌకర్యాలు కల్పించి, టీచర్లను పెంచడం ద్వారా మరింత పటిష్టంగా ప్రభుత్వ విద్య అమలయ్యేలా చూడాలి. ప్రభుత్వ అనాలోచిత చర్య కారణంగా చిన్నారులు, బాలికలు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉంది. విద్యారంగం అన్నది ఏ రాష్ట్రానికైనా ప్రాధాన్యరంగం కావాలి. ఏకోపాధ్యా స్కూళ్లను మరింతగా మెరుగు పరచి ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలి. దీంతో నిరుద్యోగ సమస్యా తీరవచ్చు. ఆర్థికంగా భారమైనా విద్యాయరంగానికి కేటాయింపులు పెంచి అనుత్పాదక రంగాలకు, ఉచితపథకాలకు కోతలు పెట్టాలి. అప్పుడే విద్యారంగం పటిష్టం కావడంతో పాటు..అక్షరాస్యతా ఉద్యమం ముందు సాగగలదు.


# రాష్ట్రంలోనే తొలి సైనిక్ స్కూల్ మన ప్రాంతానికి వచ్చే అవకాశం : ఎమ్మెల్యే జారే

### అదే జరిగితే తెలంగాణ రాష్ట్రానికే తలమానికం కానున్న అశ్వారావుపేట

**అశ్వారావుపేట జూన్ 10 ప్రజా దర్బార్**

దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన స్కూల్స్ లలో సైనిక్ స్కూల్స్ అత్యంత ప్రాధాన్యత కలిగిన స్కూల్స్ గా పరిగణించబడుతున్నాయి. ఈ స్కూల్స్ లో విద్యా ప్రమాణాలతో పాటు దేశభక్తిని చాటుతూ ఎన్నో యాక్టివిటీ కార్యక్రమాలు నిర్వహిస్తూ పిల్లలకు తమ అభిరుచులకు అనుగుణంగా వారి స్వయంకృషితో వారి కలలను నెరవేర్చుకునేందుకు వారికి దోహదపడుతూ ఇక్కడ విద్యా ప్రమాణాలు కొనసాగుతాయి. ఈ స్కూల్స్ పూర్తిగా డిఫెన్స్ అకాడమీ చేతుల్లో నడుస్తాయి. రిటైర్డ్ సైనిక్ ఉద్యోగులు ఆర్మీ పర్యవేక్షణలో ఈ స్కూల్స్ నడుపబడతాయి. ఇక్కడ ప్రవేశం పొందాలి అంటే విద్యార్థులు ఆరవ తరగతికి మరియు 9వ తరగతికి మాత్రమే ప్రవేశ పరీక్షలు రాయవలసి ఉంటుంది. ప్రత్యేకించి సైనిక్ స్కూల్స్ నిర్వహించే ప్రవేశ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించటమే కాకుండా వారు నిర్వహించే శారీరక,మానసిక పరీక్షలను కూడా విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచవలసిన అవసరం ఉంటుంది అటువంటి విద్యార్థులకు మాత్రమే ఈ సైనిక్ స్కూల్స్ లలో విద్యను అభ్యసించడానికి అవకాశం దొరుకుతుంది. ఈ స్కూల్సలో ఫీజులు కూడా అన్ని స్కూల్స్ కన్నా చాలా ఎక్కువగానే ఉంటాయి ఒక్కొక్క విద్యార్థికి 2024-25 సంవత్సరానికి ?1.83 లక్షలరూపాయలు ఫీజుగా నిర్ణయించారు. అంత ఖరీదైన విద్య కచ్చితంగా ఈ స్కూల్స్ లో ఉంటుంది.దేశవ్యాప్తంగా 33 ఓల్డ్ సైనిక్ స్కూల్స్ ఉండగా ప్రైవేటు భాగస్వామ్యంతో మరో 37 సైనిక్ స్కూల్స్ ఇప్పటికే నడుస్తున్నాయి. రాష్ట్రాల నుండి ప్రతిపాదనలు వస్తున్న పిదపా ఈ స్కూల్స్ డిమాండ్ పెరగటంతో కేంద్ర ప్రభుత్వం కొంచెం చొరవ తీసుకుని ఇవే కాకుండా నూతనంగా మరో వంద సైనిక్ స్కూల్స్ కు అనుమతి ఇచ్చింది.ఈ సైనిక్ స్కూల్స్ లో స్థానిక విద్యార్థులకు 67%, ఇతర రాష్ట్రాల విద్యార్థులకు 33% గా ఈ సైనిక్ స్కూల్స్ లో కేటాయిస్తారు ఈ క్రమంలో ఇప్పటివరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ కూడా భాగంగా ఉండటంతో ఆంధ్ర ప్రదేశ్ లోని విజయనగరం జిల్లాలోని కోరుకొండ సైనిక్ స్కూల్, చిత్తూరు జిల్లాలోని కలికిరి సైనిక్ స్కూలుకు తెలంగాణ విద్యార్థులు కూడా స్థానికులుగా పరిగణించబడ్డారు కానీ 2025 - 26 విద్యాసంవత్సరానికి సైనిక్ స్కూల్స్ అకాడమీ అధికారికంగా జీవో జారీ చేస్తూ ఇతర రాష్ట్రాల విద్యార్థుల మాదిరిగానే తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు కూడా 33% రిజర్వేషన్ లోనే





వారిని కేటాయించడం జరుగుతుంది అని ఈ సంవత్సరం నుండి వారు మాకు నాన్ లోకల్ క్యాటగిరిలోకి వస్తారు అని ప్రకటించారు. ఈ క్రమంలో తెలంగాణ నుండి సైనిక్ స్కూల్స్ కి ప్రవేశ పరీక్షలు రాసిన విద్యార్థులు తీవ్రంగా ఈ సంవత్సరం నష్టపోయారు. తెలంగాణ రాష్ట్రానికి ఒక సైనిక్ స్కూల్ కూడా లేకపోవడం ఇందుకు కారణం. ఇటువంటి క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం సైనిక్ స్కూల్స్ యొక్క ఆవశ్యకతను గుర్తించి తెలంగాణ ప్రజల కొరకు తెలంగాణ విద్యార్థులను చైతన్యపరచుటకు ఈ సైనిక్ స్కూల్స్ కచ్చితంగా తమకు అవసరం అని పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి విన్నవించుకోగా కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఒక సైనిక్ స్కూలను అనుమతి ఇవ్వటంతో వచ్చే విద్యా సంవత్సరానికి కల్లా ఇది తెలంగాణ విద్యార్థులకు అందుబాటులోకి వచ్చే అవకాశం దక్కింది. ఇటువంటి ఎంతో ప్రతిష్టాత్మకమైన సైనిక్ స్కూల్ మన ప్రాంతానికి అందులోనూ అశ్వా రావుపేట నియోజకవర్గం కేంద్రంగా ఈ సైనిక్ స్కూలు వచ్చే అవకాశం ఉందని స్వయాన అశ్వా రావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ సోమవారం శ్రీ సత్య సాయి కళ్యాణ మండపంలో జరిగిన మనం మున్సిపాలిటీ మన అభివృద్ధి కార్యక్రమంలో సభా ముఖంగా ఈ విషయాన్ని వెల్లడించారు. అందుకోసం తాను ఆ విశ్రాంతి కృషి చేస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పలుమార్లు చర్చించినట్లు తెలిపారు. ఇక్కడ ఉన్న వనరులను అవకాశాలను సైనిక్ స్కూల్ కు కావలసిన 50 ఎకరాల సువిశాల భూసేకరణ కూడా సాధ్యమని అని ఈ ప్రాంతంలో సైనిక్ స్కూల్ రావడం వల్ల గిరిజన జిల్లాకు ఎంతో ప్రాముఖ్యత కల్పించిన వారు అవుతారు అని ఈ ప్రాంత అభివృద్ధి దోహదపడుతుంది అని వారికి సవివరంగా వివరించాను అని ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే నిర్ణయం వెల్లడిస్తానని తెలిపారని త్వరలోనే మంచి శుభవార్తతో జీవో ఆర్డర్ కాపీని తీసుకుని వచ్చి నియోజవర్గ ప్రజలకు తెలియజేస్తాను అని అశ్వారావుపేట నియోజకవర్గం ను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉంచుటకు అవిశ్రాంతి కృషి చేస్తున్నానని ఇందుకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరం అని తెలంగాణలో మొట్టమొదటి సైనిక్ స్కూలు మన ప్రాంతాన్ని గనక వచ్చినట్లయితే తెలంగాణలోనే కాకుండా దేశంలోనే మన నియోజకవర్గం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటుంది అని తెలంగాణకే తలమానికంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది అని దీనికి సంబంధించిన కార్యక్రమాలను ఒరిఒడిగా ముందుకు సాగుతున్నాయి అని వచ్చే విద్యా సంవత్సరం నాటికి మన కల నెరవేర విధంగా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు.



# అనుమతులు లేని మిర్చి విత్తనాలు పట్టివేత..!!

### మారుమూల పల్లెలే లక్ష్యంగా విత్తనాల దందా

### నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్.. డిఎస్పీ రెహమాన్







**జూలూరుపాడు (ప్రజాదర్బార్)**

జూన్ 10: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో ప్రజ్వల్ కంపెనీకి చెందిన కావ్య సీడ్స్ అనుమతులు లేని సుమారు లక్ష రూపాయలు విలువైన 115 ప్యాకెట్ల మిర్చి విత్తనాలను గ్రామాల్లో రైతులకు విక్రయిస్తుండగా ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద 13 వేల నగదు, ఒక కార్ ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టులో రిమాండ్ చేస్తున్నట్లు కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ మంగళవారం మీడియా సమావేశంలో పేర్కొన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలపరిధిలోని అనంతారం గ్రామంలో సోమవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు నున్న మహేష్, పల్లపు తిరుపతిరావులు బిల్లు లేకుండా గుంటూరు నుంచి తక్కువ ధరకు తీసుకొచ్చిన విత్తనాలను రైతులకు విక్రయిస్తున్న క్రమంలో జూలూరుపాడు ఏవో దీపక్ నంద్ కు నమ్మదగిన సమాచారం మేరకు కాకర్ల క్లస్టర్ పరిధి ఏ ఈ ఓ ప్రసాద్ రావు, హెడ్ కానిస్టేబుల్ కే వెంకటరత్నం, కానిస్టేబుల్ జి వెంకటేశ్వరరావు ఒక టీం గా ఏర్పడి అనంతారం గ్రామంలో తనకి నిర్వహిస్తున్న క్రమంలో పాలెపు శివకృష్ణ ఇంటిదగ్గర వారిని గమనించిన పిదప వెంటనే ఇద్దరు పంచులను సూరారం కార్యదర్శి హరిబాబు, చెంబుని గూడెం కార్యదర్శి సతీష్ కార్యదర్శులచే పంచనామా నిర్వహించారు. పంచులలో మొదటి వ్యక్తి నున్న మహేష్(32) రెండవ వ్యక్తి పల్లపు తిరుపతిరావు (42) వద్దనుండి 115 విత్తన ప్యాకెట్లను, హుండాయ్ క్రెటా కారు, 13000 క్యాష్, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనపరచుకొని వీరిపై సీడ్స్ కంట్రోల్ ఆర్డర్ 1983 సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేసి కోర్టు ఎదుట హాజరు పరిచారు. డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ మీడియా సమావేశంలో నకిలీ విత్తనాలు అమ్ముతున్న వారిని చాకచక్యంగా పట్టుకున్న ఏవో దీపక్ ఆనంద్, సీఐ ఇంద్రసేనారెడ్డి ఎస్సై రవి మరియు పోలీస్ సిబ్బందిని అభినందించారు.

**నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్**

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. పీడీ యాక్ట్ నమోదు చేస్తాం. నకిలీ విత్తనాల సరఫరా, విక్రయాలపై గట్టి నిఘా పెట్టినం. నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి రైతులు నష్ట పోతున్నరు. దిగుబడి రాక ఆత్మహత్య చేసుకుంటున్నరు. రైతులు నష్ట పోకుండా ఉండేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నం. ఎవరూ నకిలీ విత్తనాలు కొనుగోలు చేయవద్దని డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ తెలిపారు.

# వంట చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి



**నిజాంసాగర్ (జుక్కల్) జూన్ 10, ప్రజా దర్బార్:**

విద్యార్థుల కోసం వంట చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని ఎంఈఓ అమర్ సింగ్ అన్నారు. మంగళవారం మహమ్మద్ నగర్ మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మహమ్మద్ నగర్ కాంప్లెక్స్ పరిధిలోని మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు, పాఠశాల హెచ్ఎంలకు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ఒక్కరోజు శిక్షణ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ నుండి పాఠశాలలు ప్రారంభమవుతున్నాయని, అప్పటిలోగా వంటగది పాఠశాలలు శుభ్రం చేసి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులకు వంట చేసేటప్పుడు ఏజెన్సీ నిర్వాహకులు చేతులు శుభ్రంగా కడుక్కుని వంట చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మధుసూదన్ రాజ్, సీఆర్పీలు వెంకట్ రామా గౌడ్, శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
WEDNESDAY, 11 JUNE 2025

మొదటి పేజీ తరువాయి

# ఢిల్లీలోనే మకాం వేసిన సిఎం రేవంత్

సామాజిక న్యాయంకు ప్రాధాన్యత నివ్వాలని కాంగ్రెస్ అధిష్టానం పేర్కొంది. కొందరు మంత్రుల పనితీరు సరిగా లేదంటూ ఇప్పటికే కొందరు పార్టీ నేతలు అధిష్టానానికి నివేదించారు. అలాగే మంత్రుల పనితీరుపై ఇప్పటికే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అధిష్టానానికి నివేదిక ఇచ్చారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, వివిధ స్థాయి నేతలతో భేటీలో అందిన సమాచారం ఆధారంగా ఆమె నివేదికలు రూపొందించారు. కీలక శాఖల బాధ్యతలు అన్ని కొందరు మంత్రులే నిర్వహిస్తుండటంతో పని భారం కారణంగా కొన్ని శాఖల్లో ఆశించిన ఫలితాలు రావట్లేదనే అంచనలో కాంగ్రెస్ ముఖ్య నేతలు ఉన్నారు. మంత్రుల పనితీరు వ్యవహార శైలిపై కేసి వేణుగోపాల్ గతంలోనే ఢిల్లీలో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాలనా వ్యవహారాలు, మంత్రుల వ్యవహార శైలి, పనితీరుపై తన అంచనాలను అధిష్టాన ముఖ్యులతో సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు.

## 11 ఏళ్లలో అవినీతి రహిత సమర్ధ పాలన

పార్టీ కూడా ఆరోపణలు చేయలేదని, నీతి నిజాయితీతో ఒక సమర్థవంతమైన నాయకత్వంతో మోదీ పాలన కొనసాగుతోందన్నారు.. ప్రపంచ దేశాలు సైతం భారత దేశం వైపు చూసేలా మోదీ పాలన సాగుతోంది. అన్ని సామాజిక వర్గాల వారికి పెద్దపీట వేసి పాలన చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపట్టిన అనేక పథకాలు క్షేత్ర స్థాయిలో అమలు జరిగేలా ప్రణాళికలు ఉంటున్నాయి. కరోనా సమయంలో పేద ప్రజలు ఎవరు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో రేషన్ అందించారు. 4 కోట్ల ప్రజలకి ఇళ్లు కట్టించారు. మౌలికంగా అనేక మార్పులు తీసుకొచ్చారని అన్నారు. అలాగే మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి ఇంకా బీజేపీ నేతలు దేశ అభివృద్ధికి మోడీ పాలన ఎంత కీలకమైందో వివరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. గత 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం మీద ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని, ఇది దేశ ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు. పేద, అణగారిన వర్గాలకు పెద్దపీట వేసేలా మోడీ పాలన ఉందని అన్నారు. రైతులు, యువత, మహిళలు ఈ నాలుగు ప్రధాన విభాగాల అభివృద్ధి కోసమే ప్రతి కార్యక్రమం రూపకల్పన చేశారని అన్నారు. భారతదేశం నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, ఇటీవలే 4 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా మారిందని కిషన్ రెడ్డి తెలిపారు. పన్నుల వ్యవస్థలో సమగ్ర మార్పులు చేసి, జీఎస్టీ ద్వారా 'వన్ నేషన్ వన్ ట్యాక్స్' లక్ష్యాన్ని సాధించామని తెలిపారు. 2014లో 6.91 కోట్ల పన్నులు కట్టే వారు ఉండగా, ఇప్పుడు 15.66 కోట్లకు పెరిగిందని వివరించారు. అలాగే మోడీ ప్రభుత్వం రైతుల కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని తెలుపుతూ.. వ్యవసాయ బడ్జెట్ 25,633 కోట్ల నుంచి 1.33 లక్షల కోట్లకు పెరిగిందని, 82 శాతం వరకు గిట్టుబాటు ధరలు పెరిగినట్లు వెల్లడించారు. 11 కోట్ల మంది రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఏటా నేరుగా రైతు అకౌంట్ లోకి నగదు అందిస్తామని అన్నారు.

## బస్ పాస్ ధరల పెంపుపై నిరసన

డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులు బస్ భవన్ ఎదుట మెరుపు ధర్నా చేపట్టారు. ధర్నాకు దిగిన అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు పడాల సతీష్, కడారి స్వామి యాదవ్‌తో పాటు- బీఆర్ఎస్వీ శ్రేణులను, విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సు పాస్ ఛార్జీలు పెంచడం వల్ల పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుంది. ఒక్కో విద్యార్థిపై రూ. 250 నుంచి రూ. 350 వరకు భారం పడుతోంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విద్యార్థులపై ఈ విధమైన భారం ఏదీ విధించలేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ఒకవైపు బస్సులను పెంచక విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ.. మరోవైపు చార్జీలు పెంచి విద్యార్థులపై రేవంత్ సర్కార్ ఆర్థిక భారాన్ని మోపుతుందని గెల్లు శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు.

## ఆషాఢ బోనాలకు 20 కోట్లు విడుదల

సురేఖ చెప్పారు. సరస్వతి పుష్కరాలు కూడా అద్భుతంగా నిర్వహించామని.. పక్క రాష్ట్రాల భక్తులు కూడా ఎంతో అభినందించారని అన్నారు. అధికారులు సమన్వయంతో ఉండి డ్యూటీ చేయాలని.. సంయమనం పాటించాలని కోరుతున్నామన్నారు. భక్తులతో దురుసుగా ప్రవర్తించకుండా మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ దర్శనం చేయించాలన్నారు. గత ఏడాది బోనాల సమయంలో పొన్నం ప్రభాకర్ వీడియో వైరల్ అయిందని.. ఈసారి ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎవరి డ్యూటీ వారు సక్రమంగా చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు సూచించారు. గోల్కొండ జగదాంబిక అమ్మవారి తొలి బోనంతో బోనాల ఉత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. గోల్కొండ జాతర, బల్కంపేట ఎల్లమ్మ తల్లి వార్షిక కల్యాణోత్సవం, లష్కర్, లాల్ దర్వాజ బోనాలు, అమ్మవారి అంబారి ఊరేగింపు, రంగం కార్యక్రమాలు అన్ని సక్రమంగా జరిగేలా యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఈసారి బోనాలకు ప్రభుత్వం రూ. 20 కోట్లు- విడుదల చేసిందన్నారు. నూతన దేవాలయాలు యాడ్ అయ్యాయి కాబట్టి ఇంకో 10 శాతం ఫండ్స్ రిలీజ్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎండోన్మెంట్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ చెక్కులు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలన్నారు. డ్యూటీ లా కాకుండా ప్రతి ఒక్కరు అమ్మవారి ఆజ్ఞతో సేవ చేస్తున్నామని అనుకోవాలన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం జరగాలని కోరుకుంటు-న్నట్లు- మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ ఏడాది తొలి బోనం జూన్ 26న చారిత్రాత్మక గోల్కొండ కోటలో ప్రారంభం కానుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. తర్వాత వరుసగా బల్కంపేట ఎల్లమ్మ, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనాలు జరగనున్నాయి. బోనాల పండుగను రాష్ట్ర గౌరవానికి మారు పేరుగా మార్చేందుకు ప్రభుత్వం ఇప్పటికే రూ. 20 కోట్లు- కేటాయించింది. పండుగకు ముందు దేవాలయాల అభివృద్ధికి ఇవ్వబోయే చెక్కులను రెవెన్యూ మరియు ఎండోమెంట్స్ శాఖలు సమన్వయం చేసుకొని పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా హైదరాబాద్ నగరానికి గుర్తింపు తీసుకొచ్చే బోనాల ఉత్సవాలపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. బోనాల పండుగను ఏ అడ్డంకులు లేకుండా నిర్వహించేం దుకు జీహెచ్ఎంసీ, శానిటేషన్, రెవెన్యూ, లైటింగ్, వాటర్ ఫెసిలిటీ-, కంట్రోల్ రూమ్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. పోలీసు శాఖ లా అండ్ ఆర్డర్ పరంగా అప్రమత్తంగా ఉండాలి. అన్ని శాఖలతో సమన్వయం పెంచి పండుగ వేళ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. అధికారులు తమ బాధ్యతను కేవలం ఉద్యోగంగా కాకుండా, భక్తి భావంతో సేవగా భావించి ప్రతి చర్యను శ్రద్ధగా చేయాలని మంత్రి సూచించారు. ప్రత్యేకించి ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ, బల్కంపేట ఎల్లమ్మ ఉత్సవాలపై 'ప్లాన్ ఆఫ్ యాక్షన్' సిద్ధం చేయాలని అన్నారు.

## బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు అనుకూలం

మంగళవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు తెలంగాణ అనుకూల ప్రదేశమన్నారు. తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమయ్యేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ఏడాదిన్నరలో రూ.3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. ప్రభుత్వంపై నమ్మకంతో పెట్టు-బడిదారులు ముందుకు వస్తున్నారన్నారు.

# తహశీల్దార్ చేయవలసిన చిన్న తప్పిదాలే సరి చేయడం కొరకే నా రెవెన్యూ సదస్సులు

### అక్రమన భూములు ప్రభుత్వ స్థలాలు ఆప్క్రమించుకున్న స్థలాలను రెవెన్యూ సదస్సులో సమస్య కాలం లేదా లేదని రైతుల నాయకుల విమర్శనలు వెలువెత్తుతున్న వేళ



**ఆమనగల్ ప్రతినిధి జూన్ 10 ప్రజా దర్బార్**

ఎంతో ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులు భూభారతి పథకం ద్వారా చిన్న చిన్న సమస్యలను రెవెన్యూ సదస్సులో పరిష్కరించుకోవచ్చని రైతులను ఆర్జీలు చేసుకోవడం ప్రజల నుండి ప్రభుత్వం అప్లికేషన్ ఫారం లో ద్వారా తీసుకోవడం జరుగుచున్నది రెవెన్యూ శాఖ చిన్న చిన్న సమస్యను పరిష్కరించే అధికారాలు ఉన్నా కూడా రైతులను నానా ఇబ్బందులు గురి చేస్తున్నారని రెవెన్యూ సదస్సులో ప్రజలు ఆరోపిస్తున్నారు ఒక రైతు గత సంవత్సరం నుండి మా తాత నుండి సంక్రమించినటువంటి ఆస్తి మా తండ్రి కి మాకు చేయాలని కోరిన ఆర్జీలు పెట్టిన కూడా పనిచేయలేదని ఇప్పుడు రెవెన్యూ సదస్సులో కూడా అవే సమస్యలు పరిష్కరించవచ్చు ఆర్జీలు పెట్టకుండానే దరఖాస్తు ఫారంలో నమోదు చేయడం జరిగినది రైతులు తెలియజేస్తున్నారు ఇకనుండి అయినా రైతులు ఇచ్చినటువంటి ఆర్జీలు పరిష్కరించగలరని సంబంధిత రెవెన్యూ అధికారులను రైతులు కోరుతున్నారు దరఖాస్తులు ఇచ్చినటువంటి వారిలో మాజీ మండల అధ్యక్షులు దావా ధనుంజయ నాయకులు గుర్రం కేశవులు యువ నాయకులు కొప్పు యాదయ్య ఖాదర్ ఖాద్రి రైతులు ఆమనగల్ ఆర్జీలు అందజేశారు.

# ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**నిర్మల్, జూన్ 10(ప్రజాదర్బార్, ప్రతినిధి)**

ఈవీఎంల భద్రతను పర్యవేక్షిస్తూ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం ఉదయం కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎం గోదామును రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. గోదాములో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును కలెక్టర్ సమీక్షించారు. భద్రతా పరంగా ఎలాంటి లోపాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పోలీస్ సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. ఈవీఎంల భద్రత, లాజిస్టిక్ ఏర్పాట్లు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరిపల్లి శ్రావణ్ రెడ్డి, సిరికొండ రమేష్, గంద్రత్ రమేష్, హైదర్, మజర్, ప్రశాంత్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు గజానంద్, ఈడిఎం నదీమ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేషన్.. నో.. పరేషాన్..

### రేషన్ దారులకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ సర్కార్



**కొత్తూరు, జూన్ 10 (ప్రజా దర్బార్):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ సరుకుల పంపిణీ సమయాన్ని ఈ నెల 30వ తేదీ వరకూ పొడిగించింది. ఈ నెల ఒకటో తేదీ నుంచి తెలంగాణలో రేషన్ దుకాణాలలో ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఒకేసారిమూడు నెలలకు సరిపడా రేషన్ బియ్యాన్ని అందించాలని నిర్ణయం తీసుకుంది. రానున్న మూడు నెలలు ప్రకృతి వైపరీత్యాలు వచ్చే అవకాశమున్నందున మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి అందించాలని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలతో ఒక్కొక్క రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యుడికి పద్దెనిమిది కేజీల బియ్యాన్ని అందిస్తుంది. కుటుంబంలో ఎంత మంది ఉన్నప్పటికీ అన్నిపద్దెనిమిది కేజీల బియ్యాన్ని ఇవ్వాలని నిర్ణయించింది.

**మూడు నెలలకు ఒకేసారి ఇస్తుండటంతో..**

అయితే ఒకేసారి రేషన్ బియ్యం ఇస్తుండటంతో రేషన్ దుకాణాల వద్ద రద్దీ పెరిగింది. ఉదయం నుంచి రాత్రి వరకూ క్యూ లైన్ లతో పడిగాపులు పడుతున్నారు. అనేక మంది జాగారం చేయాల్సి వస్తుంది. తీరా తమ వంతుకు వచ్చేసరికి స్టాక్ అయిపోతుండటంతో నిరాశతో వెను దిరగాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అందుకే ఈ నెల 30వ తేదీ వరకూ రేషన్ దుకాణాలు తెరిచే ఉంటాయని, అందరికి పంపిణీ చేయడానికి సరిపడా స్టాక్ రేషన్ దుకాణాల వద్ద ఉందని ప్రభుత్వం ప్రకటించింది. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రేషన్ కార్డులున్న వారందరికీ మూడు నెలలకు సరిపడా సన్న బియ్యాన్ని అందచేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపింది.


**గడువు పెంచడంతో..**

రేషన్ సరుకులను ఇచ్చే గడువును పెంచిన కారణంగా కొంత రద్దీ తగ్గుతుందని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో మొత్తం 90 లక్షలకు పైగా రేషన్ కార్డులున్నాయి. అందులో మూడుకోట్ల మందికి సన్నబియ్యాన్ని తెలంగాణ ప్రభుత్వం అందిస్తుంది. ప్రతినెల రేషన్ దుకాణాలకు రెండు లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేస్తుంది. ఎక్కడా బియ్యం కొరత అంటూ లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. కొత్త రేషన్ కార్డులు వస్తే మరో ముప్ఫయి లక్షల మంది లబ్దిదారులు పెరిగే అవకాశముంటున్నారు. ఈ సన్నబియ్యం పథకం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మొత్తం 10,615 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. రద్దీని తగ్గించేందుకు, అందరికీ రేషన్ బియ్యం అందేలా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# రానున్న స్థానిక ఎన్నికలకు బిజెపి కార్యకర్తలు సిద్ధంకండి

### మానకొండూరులో బిజెపి మండల కార్యవర్గ సమావేశం





**ప్రజాదర్బార్, మానకొండూరు,ఆర్ సి:**

కరీంనగర్ జిల్లా మానకొండూరు మండల కేంద్రంలోబీజేపీ మండల అధ్యక్షుడు కంది రాజీరెడ్డి ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఇతర నాయకులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన బీజేపీ జిల్లా కోశాధికారి వైద్య రామానుజం మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రభుత్వ 11 సంవత్సరాల పాలన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆర్టికల్ 370 రద్దు, అయోధ్య రామ మందిర నిర్మాణం, ట్రిపుల్ తలాక్ బిల్లు వంటి సాహసోపేత నిర్ణయాలను ఆయన గుర్తుచేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, రంగు భాస్కరాచారి మాట్లాడుతూ, కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, అత్యధిక స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు గెలుపొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కంపు భరించలేం ..

### కాళేబరాల వాహనాలను అడ్డుకున్న దోర్నాల్ గ్రామస్తులు

### మరియా ఫీడ్ ఫ్యాక్టరీని తొలగించాలని డిమాండ్





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,జూన్ 10(ప్రజాదర్బార్)**

మరియా ఫీడ్ ఫ్యాక్టరీ నుంచి వచ్చే దుర్వాసనను భరించలేకపోతున్నామని,ఫ్యాక్టరీ ని తొలగించాలని దోర్నాల్ గ్రామస్తులు డిమాండ్ చేశారు. గత ఐదు రోజులుగా మరియా ఫీడ్ ఫ్యాక్టరీ నుంచి వచ్చే దుర్వాసనను భరించలేక వికారాబాద్ జిల్లా ధారూర్ మండలం దోర్నాల్ గ్రామస్తులు మరియా ఫీడ్ కు తరలించే పశు కాళేబరాల వాహనాలను సోమవారం సాయంత్రం అడ్డుకున్నారు. ఆ ఫ్యాక్టరీలో పశు కాళేబరాల (బొక్కల) నుంచి నూనెలు తయారు అవుతాయని ప్రజలు అనుకుంటున్నారు.ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులు పడుతుంటే కొందరు ఆ ఫ్యాక్టరీకి వత్తాసు పలికారని , వారి ఇంటి దగ్గరలోనే కాళేబరాల వాహనాలను రాత్రి మొత్తం నిలిపారు. రెండు రోజులుగా వాహనాలు గ్రామంలో నిలిపివేసి ప్రజలందరూ ధర్నాకు దిగడంతో గ్రామం అంత కంపుతో నిండిపోయింది.మంగళవారం ఉదయం



వాహనాలను గ్రామంలోని శివాజీ విగ్రహం వద్ద రోడ్డు పై పెట్టి ప్రజలు నిరసనకు దిగారు.ఈ ఫ్యాక్టరీ పెట్టినప్పటి నుంచి గ్రామంలోని ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని, పశువులు, కోళ్లు చనిపోవడం జరుగుతుందని ప్రజలు మండిపడుతున్నారు.నిత్యం కంపు కొడుతుంటే తాము ఎలా బ్రతకాలని, అధికారులు కూడా కంపు భరించాల్సిందే అని మంకుపట్టు పట్టుకొని కూర్చున్నారు.అధికారులకు ఎన్ని సార్లు విన్నవించిన తమ సమస్య పరిష్కరించలేక పోతున్నారని అధికారులను నిలదీశారు. ప్రజలను నిరసన చేయకుండా డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి అడ్డుకునేందుకు ప్రయత్నించగా,ప్రజలు మాత్రం ఫ్యాక్టరీ తొలగిస్తేనే నిరసన విరమించుకుంటామని అన్నారు.వికారాబాద్ ఆర్డీఓ వాసు చంద్ర సంఘటన స్థలాన్ని వచ్చి ప్రజలకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా లాభం లేకుండా పోయింది. ఫ్యాక్టరీ తొలగించి ఆ కంపు నుంచి విముక్తి చేయాలని ప్రజల కోరుతున్నారు.



# బడిగంటకు వేళాయె...!

**జూన్ నెల అంటేనే అందరికీ దడ**

**నిరుపేద మధ్యతరగతి ప్రజలకు ఫీజుల కష్టాలు**

**రేపటి నుండి ప్రారంభం కానున్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు**

**విద్యార్థులకు రేపటి నుండి పుస్తకాల మోత**

**బడి బస్సులు భద్రమేనా..!**






**ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, జూన్ 10:**
జూన్ నెల వచ్చిందంటే చాలు బడి గంటకు వేళాయె అని అర్థం. ప్రతి ఒక్కరిలో జూన్ నెల అంటేనే అందరి గుండెల్లో రైళ్లు పరిగెడుతాయి. నిరుపేద, మధ్యతరగతి ప్రజలకు ఫీజుల కష్టాలు ప్రారంభమయ్యాయి అని అర్థం. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేపటినుండి ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. ఇక విద్యార్థులకు పుస్తకాల మోత ప్రారంభం కానుంది. జూన్ నెల వచ్చిందంటే చాలు విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల చదువుల కోసం అప్పులు చేసి మరి పుస్తకాలు, బ్యాగులు, స్కూల్ యూనిఫామ్, డ్రస్సులు, బూట్లు ఇలా అన్ని కొనుగోలు చేస్తూ తమ పిల్లలను పాఠశాలలను పంపించేందుకు తగిన ఏర్పాట్లను చేసుకుంటున్నారు. జూన్ నెల వచ్చిందంటే చాలు తమ ఖర్చులు ఒక్కసారిగా విపరీతంగా పెరిగిపోతూ ఉన్నాయి. దీనికి తోడు ప్రతి ఏడాది ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాలలో ఫీజులు పెంచడంతో మధ్యతరగతి ప్రజలపై భారం పెరగనుంది. కార్పొరేట్ పాఠశాలల్లో మరియు కళాశాలలో యాజమాన్యం తమ ఇష్టానుసారంగా ఫీజులను పెంచుకుంటూ పోతున్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఫీజులు ఇష్టానుసారంగా పెంచడంతో వారిని కట్టడి చేసి ప్రశ్నించేవారు కరువయ్యారు. సామాన్య మధ్యతరగతి ప్రజలకు మాత్రం కష్టాలు తప్పడం లేదు. విడతల వారీగా ఫీజులు చెల్లిస్తూ వస్తున్న జూన్ మాసంలో మాత్రం విద్యార్థులకు కావలసిన పుస్తకాలు, బ్యాగులు, డ్రెస్సులకు మాత్రం దండిగా ఖర్చు చేసే పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు డబ్బులు లేకపోవడంతో అప్పులు చేసి మరి కొనే పరస్థితి వచ్చింది. డబ్బులు లేక ఇబ్బందులు పడేవారు బయట వడ్డీలకు తీసుకొచ్చి మరి తమ పిల్లలను చదివిస్తున్నారు. ఇప్పటికే వ్యాపారాలు సరిగ్గా నడవక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

**బడి బస్సులు భద్రమేనా..!**

రంగారెడ్డి జిల్లాలో ఎన్నో ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయి. ఆ పాఠశాలల్లో, కళాశాలల్లో నడిచే బస్సులు భద్రమేనా అని అందరిలో ఒక ప్రశ్నగా మిగిలిపోయింది. రవాణా శాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలల, కళాశాలల బస్సులపై దృష్టి సారించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. జూన్ నెల వచ్చిందంటే చాలు స్కూల్ బస్సుల యొక్క ఫిట్నెస్, ఇన్సూరెన్స్, టాక్స్ లాంటివి అన్ని సరి చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది. కానీ కొన్ని పాఠశాలల్లో, కళాశాలల్లో బస్సులు ఫిట్నెస్ లేకుండా నడుస్తున్నాయన్న ఆరోపణలు గతంలో వచ్చాయి. కావున ప్రైవేటు పాఠశాలల్లో మరియు కళాశాలలో నడిపించే బస్సుల పైన రవాణా శాఖ అధికారులు కచ్చితంగా దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాలం చెల్లిన బస్సులు ఉంటే కచ్చితంగా వాటిని సీట్ చేయాలని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

**పెరిగిన ఆర్టీసీ టికెట్, బస్సు పాస్ ధరలు**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రకాల బస్సు టికెట్ ధరలతో పాటు బస్‌పాస్ ఛార్జీల ధరలు పెరిగాయి. సాధారణ ప్రజలతో పాటు స్టూడెంట్ బస్ పాస్ ధరలను కూడా టీజీఆర్టీసీ పెంచింది. పెంచిన బస్ పాస్ ధరలు తక్షణం అమల్లోకి రానున్నాయి. 20 శాతానికి పైగా బస్ పాస్ రేట్లు పెరిగాయి. రూ.1150 ఉన్న ఆర్డినరీ పాస్ ధర రూ.1400 కు పెంపు, రూ.1300 ఉన్న మెట్రో ఎక్స్‌ప్రెస్ పాస్ రూ.1600, రూ.1450 ఉన్న మెట్రో డీలక్స్ పాస్ రూ.1800కు పెంచారు. విద్యార్థులకు కొత్త బస్ పాస్ లకు అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాష్ట్రంలో ఈ నెల12న విద్యాసంస్థలు తెరవనున్న క్రమంలో విద్యార్థులకు కొత్తగా బస్సు పాస్‌లకు టీజీ ఆర్టీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ నెల వచ్చిందంటే విద్యార్థుల తల్లిదండ్రులకు ఫీజులు, పుస్తకాలు లాంటి ఎన్నో చెల్లించాల్సి ఉంటుంది. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కసారిగా బస్సుల టికెట్ ధరలతో పాటు విద్యార్థుల బస్ పాస్ ధరలను కూడా పెంచడంతో వారిపై పెను భారం పడనుంది. అందుకే జూన్ నెల వచ్చిందంటే చాలు సామాన్య, నిరుపేద, మధ్యతరగతి ప్రజల గుండెల్లో రైళ్లు పరిగెడు తున్నాయి. అందుకే విద్యార్థుల తల్లిదండ్రులు జూన్ నెల వచ్చిందంటే వామ్మో జూన్ నెలనా అంటూ నోరేళ్ల బెడతారు.



# అమ్మ మాట అంగన్వాడి బాట



**హుజూర్నగర్ జూన్ 10 ప్రజా దర్బార్**
మేళ్లచెరువు గ్రామ పరిధి లో నాలుగవ సెంటర్ అంగన్వాడి సెంటర్ నందు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఈవో ఫరీద్ హాజరైనారు మూడు నుండి ఐదు సంవత్సరాల పిల్లలు తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రంలోనే ఉండాలి. అంగన్వాడీలో భోజనం తప్పకుండా చేయాలి. అంగన్వాడీ సేవలను ఉపయోగించుకోవాలి. ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలు గవర్నమెంట్ స్కూల్లోనే జాయిన్ చేయాలి అని చెప్పారు. హుజూర్నగర్ సిడిపిఓ వెంకటలక్ష్మి అంగన్వాడిలో పిల్లల్ని చేర్పిస్తే ముందు సదుపాయాల గురించి ప్రత్యేకంగా పాంప్లెట్ ముద్రించి ఇంటింటికి పంపిణీ చేసి 30 నెలలు నిండిన పిల్లల్ని అంగన్వాడీ కేంద్రానికి స్వాగతించే కార్యక్రమంలో పాల్గొన్నారు. సూపర్వైజర్ సోమమ్మ మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మీ పిల్లలకు ఆటపాట చదువు భోజనం అన్ని వసతులు ఉంటాయని ప్రతి ఒక్కరూ ఉప యోగించుకోవాలని అన్న అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ గోపి మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ సంఘబంధం సభ్యులు అంగన్వాడీ టీచర్స్ ఉల్లి ప్రియాంక.మీసాల నాగమణి ఆకుల రజని. గోవర్ధని. ఇట్టిమల్ల రేణుక అక్కమ్మ అంగన్వాడీ కేంద్రాల పరిధిలో అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఖరీఫ్ పంటను నెల ముందుగా నాట్లు వేయాలి

**పంటలలో రసాయన ఎరువులు వాడకం తగ్గించాలి**

**రైతుల అవగాహన సదస్సులో ఎమ్మెల్యే దొంతి**



**ప్రజాదర్బార్ (నర్సంపేట) 10 జూన్ :**
ఖరీఫ్ పంటను నెల ముందుగా నాట్లు వేయాలని, తద్వారా రబీ సీజన్ పంటలో వర్షాలు రాకముందే ధాన్యం ఉత్పత్తి, కొనుగోలు పూర్తి అవుతుందని, అలాగే రైతులు పంటలలో రసాయన ఎరువులు వాడకం తగ్గించాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రైతులకు సూచించారు. ఖానాపూర్ మండల కేంద్రంలో ప్రొ.జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప్ అభియాన్ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్ లో నాట్లు బాగా ఆలస్యంగా వేయడంతో ఖానాపూర్ మండలంలో ధాన్యం కోతకు ఆలస్యంగా వస్తుందని తద్వారా అకాల వర్షాలతో రైతులు నష్టపోతున్నారని, కొనుగోలు కేంద్రాలలో కూడా ఇబ్బందులు జరుగుతున్నాయని అన్నారు. వీటిని అధిగమించాలంటే ఖరీఫ్ సీజన్ లోనే నాట్లు ముందుగా వేసి పంటలను ముందుకు జరిపి వేయాలని రైతులను కోరారు. జూలై మొదటి వారంలో నాట్లు వేసేందుకు అనుగుణంగా సాగునీటిని విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ అల్దాస్ జనయ్య , నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి

**వికారాబాద్ తహసిల్దార్ లక్ష్మీనారాయణ**





**వికారాబాద్ జిల్లాప్రతినిధి, జూన్10(ప్రజాదర్బార్)**
భూ భారతి రెవెన్యూ సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ మండల తహశీల్దార్ లక్ష్మీ నారాయణ అన్నారు.మంగళవారం వికారాబాద్ మండలం నారాయణ పూర్ గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సును మండల తహశీల్దార్ లక్ష్మీ నారాయణ నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం రైతుల సమస్యలు పరిష్కరించుకు నేందుకు భూభారతి రెవెన్యూ సదస్సులో గ్రామ గ్రామాన నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఎన్నో రోజులుగా పేరుకు పోయిన సమస్యలు పరిష్కరించుకోవడం జరుగుతుందన్నారు. గ్రామంలోని ప్రజలందరి రెవెన్యూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి సదస్సు నిర్వహిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరేష్, కార్యాలయ సిబ్బంది కృష్ణ,సుదర్శన్,ప్రవీణ్ తదితరులు ఉన్నారు

# భూసమస్యల పరిష్కారానికే భూభారతి రెవెన్యూ సదస్సులు



**కోదాడ,జూన్ 10(ప్రజాదర్బార్):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధరణి స్థానంలో భూభారతి చట్టాన్ని తీసుకురావడంతో కోదాడ మండలము లోని అన్ని గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు తహసీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం కోదాడ మండలం గుడిబండ గ్రామము లో కోదాడ తహసిల్దార్ వాజిద్ అలీ ఆధ్వర్యంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సదస్సులో తహసిల్దార్ మాట్లాడుతూ అన్ని గ్రామాలలో రైతులకు భూభారతి పై అవగాహన కల్పించడం కొరకు ప్రతిరోజు గ్రామాలలో భూ భారతి రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భూభారతి రెవెన్యూ సదస్సులో రైతులకు భూ సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకొస్తే సమస్యకు పరిష్కారం చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాక్స్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస రెడ్డి,తుమాటి నాగిరెడ్డి,ఇర్ల నర్సింహారెడ్డి,ఓరుగంటి రామకృష్ణ రెడ్డి,కుక్కడపు నాగరాజు, సూరయ్య,మండల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో కురుమ గోళ్ళలకు తీవ్ర అన్యాయం

**కాంగ్రెస్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి మంత్రి పదవి ఇవ్వాలి**



**హుజరాబాద్/ జమ్మికుంట ప్రతినిధి, జూన్ 10 (ప్రజా దర్బార్):**
తెలంగాణ రాష్ట్రంలో బీసీ సామాజిక వర్గానికి పెద్ద పీఠం వేస్తున్నాం అని చెప్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పడానికి తప్ప బీసీలకు మాత్రం ఎటువంటి న్యాయం చేయడం లేదు దానికి నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణలో కురుమ గొల్లలకు మంత్రి పదవి కేటాయించకపోవడమే కారణం తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగినటువంటి రెండవ బీసీ సామాజిక వర్గం కురుమగోల్ల కులం అలాంటి కులానికి మంత్రి పదవి ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వంనికి సిగ్గుచేటు అని ఒక ప్రకటనలో కొమ్ము నరేష్ కురుమ గొల్ల గొర్రెల పెంపకం దారుల సహకార సంగం సెక్రెటరీ జమ్మికుంట తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నాడు తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సమితి కెసిఆర్ అధికారంలో ఉన్న రోజున కురుమలకు గొల్లలకు మంత్రి పదవి ఇచ్చి గొర్లను యూనిట్లు కేటాయించి ఒక నూతన ఉరవడికి శ్రీకారం చుట్టింది అలాంటి కుర్మలకు విడుదలవారీగా రావాల్సిన గొర్ల యూనిట్ల స్కీముని ఇవ్వకపోవడమే కాకుండా ఈరోజు మంత్రి పదవి కేటాయించకపోవడం కూడా కురుమలపై గొల్లలపై ఈ ప్రభుత్వానికి కక్షపూరితమైనటువంటి ఉరవడిగా అని చెప్పవచ్చు. కాంగ్రెస్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి వెంటనే మంత్రివర్గ విస్తరణలోకి తీసుకొని ఒక మంత్రి పదవి కేటాయించాలని డిమాండ్ చేశారు .లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా కురుమగుల్ల బిడ్డలు ఏకమై రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో కురుమ గొల్లబిడ్డల కులం ద్వారా నిరసనలు కార్యక్రమాలు చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జింకిరి రమేష్ తనుగుల రాకేష్ నీలం సిద్దు పాల్గొనడం జరిగినది.

# నాణ్యమైన భోజనాన్ని అందించేలా చూడాలి




**దండేపల్లి, జూన్ 10(ప్రజా దర్బార్) :**
పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించేలా నిర్వాహకులు చూడాలని వెల్గనూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే. విజయలక్ష్మి సూచించారు. మంగళవారం ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ పరిధిలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, భోజన నిర్వాహకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో రుచికరమైన భోజనం అందిస్తేనే విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి బాగా చదువుకోగలుగుతారని, తద్వారా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతుందని పేర్కొన్నారు. వంటగది, సామాగ్రి, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,భోజన నిర్వాహకులు పాల్గొన్నారు.

# స్కావెంజర్‌లకు శిక్షణ



**దండేపల్లి, జూన్ 10(ప్రజా దర్బార్) :**
దండేపల్లి ఉన్నత పాఠశాలలో మండల స్థాయి స్కావెంజర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దుర్గం చిన్నయ్య, రిసోర్సు పర్సన్ లక్ష్మణాచారి, సిసిఓ చుంచు మల్లేష్, ఎంఐసి నగేష్, సీఆర్పిలు రమేష్, సురేందర్, మెసెంజర్ పోచన్న మండలంలోని అన్ని పాఠశాలల స్కావెంజర్లు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన యోగా విద్యార్థులు



**తాండూరు, జూన్ 10 ( ప్రజాదర్బార్ )**
పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటిన యోగ విద్యార్థులు మంగళవారం తాండూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యోగ గురువు యూత్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో శుభ్రం చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ యోగా ద్వారా ఆరోగ్యంగా ఉంటారని మొక్కలు నాటడం ద్వారా పర్యావరణం రక్షించబడుతుందని కావున ప్రతి ఒక్కరూ యోగ చేయండి పర్యావరణం కాపాడడానికి మొక్కలు నాటండి అన్నారు. ఈ కార్యక్రమంలో వేణు, వినయ్, మహేష్, రామకృష్ణ, విష్ణు, లక్ష్మణ్, సాయిరాం, గ్రామస్తులు, పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను పరామర్శించిన పాస్టర్లు



**నిజాంసాగర్ (జుక్కల్) జూన్ 10, ప్రజాదర్బార్:**
హైదరాబాద్ లోని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అనారోగ్యంతో చికిత్స పొంది కోలుకొని నివాస గృహంలో విశ్రాంతి తీసుకుంటున్న సమాచారం తెలుసుకొని మంగళవారం ఎమ్మెల్యేను పాస్టర్లు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని ప్రార్థనలు చేశారు. పరామర్శించిన వారిలో పాస్టర్లు సంజీవ్ సామిల్,శైలేష్,ఎస్ఎంసి మాజీ చైర్మన్ మీసన్ పల్లి గంగారాం ఉన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఎఫ్ డీపీ

## - ప్రధాన శిక్షకులుగా పాల్గొన్న ఐఐటీ మద్రాసు, మహీంద్రా విశ్వవిద్యాలయాల ఆచార్యులు

**పటాన్ చెరు, జూన్ 10, (ప్రజాదర్బార్):**
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో కంప్యూటర్ ఆర్గనైజేషన్, ఆర్కిటెక్చర్ పై నిర్వహించిన వారం రోజుల అధ్యాపక వికాస కార్యక్రమం (ఎఫ్ డీపీ) విజయవంతంగా ముగిసింది. స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కంప్యూటర్ సైన్స్, కృత్రిమ మేధస్సు-డేటా సైన్స్ (ఏఐ%డ%డీఎస్) విభాగాలు సంయుక్తంగా ఈ ఎఫ్డీపీని హైబ్రిడ్ విధానం (ఆన్ లైన్, ఆఫ్ లైన్)లో నిర్వహించి, గీతం మూడు ప్రాంగణాల ఆచార్యులకు తగిన మార్గనిర్దేశనం చేశారు. ఐఐటీ మద్రాసు ప్రొఫెసర్ మధు ముత్యం, మహీంద్రా విశ్వవిద్యాలయం నుంచి డాక్టర్ భార్గవ రాజారాం, డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆలపాటి వంటి ప్రముఖ నిపుణులు (రిసోర్స్ పర్సన్లు) విస్తృత శ్రేణి అంశాలను వారికి విశదీకరించారు. వీటిలో హార్డ్ వేర్ ఫండమెంటల్స్, మెయిన్ మెమరీ ఆర్కిటెక్చర్, ఇన్ స్ట్రక్షన్-లెవల్ ప్యారలలిజం, క్యాచి మేనేజ్మెంట్, సిస్టమ్ ఆప్టిమైజేషన్ టెక్నిక్ వంటివి ఉన్నాయి. వాటిపై లోతైన అవగాహన ఏర్పడేలా అభ్యాస అనుభవాన్ని గీతం అధ్యాపకులలో వారు మెరుగుపరిచారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.రామశాస్త్రి, సీఎస్ఈ డీన్ ప్రొఫెసర్ అరుణ్ కుమార్, అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ శాంతి చిలుకూరి, సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా, ఏఐ%డ%డీఎస్ విభాగాధిపతి ప్రొఫెసర్ వి.శిరీష నేతృత్వంలో, డాక్టర్ యు.శ్రీనివాసరావు, శ్రీసౌమ్యల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు. ఈ వారం రోజుల అధ్యాపక వికాస కార్యక్రమంలో గీతం హైదరాబాదు, బెంగళూరు,



విశాఖపట్నం ప్రాంగణాలలోని 70 మంది అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇది ఆయా ప్రాంగణాల మధ్య సమన్వయ సహకారాలతో పాటు విద్యాభివృద్ధిని కూడా పెంపొందించింది అనడంలో అతిశయోక్తి లేదు.

# మనోభావాలను దెబ్బతీసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి : బిజెపి నాయకులు





**తాండూర్ జూన్ 10( ప్రజాదర్బార్ )**
హిందువుల మనోభావాలను దెబ్బతీసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. తాండూరు మండలం కరణ్ కోట్ పిఎస్ నందు నిన్న రాత్రి ఖాంజాపూర్ గడ్డ రింగ్ రోడ్ ఆనుకొని ఉన్న బీరప్ప గుడి వెంకటేశ్వర స్వామి గుడి సమీపాన ఆవు తలను నరికి అక్కడ ఉంచడం జరిగింది. ఇట్టి విషయాన్ని తాండూర్ నుంచి వికారాబాద్ వెళుతున్న వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి గుర్తించి సమాచారం బిజెపి శ్రేణులకు అందించడంతో అక్కడికి బిజెపి నాయకులు చేరుకొని ఇట్టి విషయాన్ని పోలీసువారికి సమాచారం అందించి జరిగిన విషయమై తాండూర్ డివిజనల్ పోలీస్ ఆఫీసపాల్గొనడంరెడ్డి కి కరణ్ కోట్ సిఐకి కంప్లైంట్ ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఎవరైతే హిందూ మనోభావాలను హిందూ ఆరాధ్య దైవం అయినటువంటి గోమాత తలను నరికి అక్కడ వేసారో అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం బిజెపి జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్ నియోజకవర్గ కన్వీనర్ రజనీకాంత్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు యాలాల మండలం అధ్యక్షులు శివకుమార్ తాండూరు మండల నాయకులు మల్లు రవి పట్టణ ఉపాధ్యక్షులు ప్రహ్లాద్ జాదవ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ జనరల్ సెక్రెటరీగా గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రజా దర్బార్ ప్రతినిధి జూన్ 10**
కామారెడ్డి: టీపీసీసీ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో కామారెడ్డికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గడ్డం చంద్రశేఖర్ రెడ్డికి స్థానం దక్కింది. ఆయనను టీపీసీసీ జనరల్ సెక్రెటరీగా నియమిస్తూ ఏఐసీసీ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం నిజాంసాగర్? చౌరస్తాలో సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్? నాయకుడు గడ్డం సురేందర్? రెడ్డి, మాజీ కౌన్సెలర్లు పాత శివ కృష్ణమూర్తి, చాట్ల వంశీకృష్ణ, నాయకులు పంపరి శ్రీనివాస్?, సలీం తదితరులు పాల్గొన్నారు. టీపీసీసీ బీఆర్?ఎస్? నుంచి కాంగ్రెస్‌లోకి.. గడిచిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్?లో కొనసాగిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి దంపతులను పార్టీలో వివాదాల కారణంగా సస్పెండ్ చేశారు. దాంతో నాటి పీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో వారిరువురు కాంగ్రెస్?లో చేరారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ ఛైర్మన్ నిట్టు జాహ్నవిపై అవిశ్వాసం నెగ్గడంతో పార్టీ నాయకత్వం గడ్డం ఇందుప్రియకు ఛైర్మన్ పదవిని కట్టబెట్టింది. పాలకవర్గం పదవీకాలం పూర్తి కావడంతో ఇందుప్రియ భర్తకు టీపీసీసీలో అవకాశం దక్కింది

# సామాజిక మాధ్యమాలలో అనుచిత పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు



**దండేపల్లి,జూన్ 10(ప్రజా దర్బార్) :**
సామాజిక మాధ్యమాలలో అనుచిత పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని దండేపల్లి ఎస్సై తహసీనోద్దిన్ హెచ్చరించారు. మంగళవారం ఎస్సై విలేకరుల తో మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల ద్వారా విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టకూడదని, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రాజకీయ, కుల, మత, ప్రాంతీయ వివాదాలకు తావు ఇచ్చేలా వ్యవహరించకూడదని,శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా పోస్టులు, వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దని,ఏదైనా వర్గాన్ని కించపరచడం, తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం, షేర్ చేయడం నేరంగా పరిగణింపబడుతుందని, ఒక గ్రూపులో ఇలాంటి పోస్టు షేర్ అయితే ఆ గ్రూపు అడ్మిన్ బాధ్యుడిగా పరిగణింపబడుతాడు. ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ ఉంటుందని వివరించారు. అనుచిత పోస్టులు ఫార్వర్డ్ చేస్తే కేసులు నమోదు చేస్తామని, సామాజిక మాధ్యమాలు సమాజానికి మంచిని చేకూర్చే విధంగా ఉపయోగించుకోవాలని సూచించారు.

# శుచి, శుభ్రతతో మధ్యాహ్న భోజనం అందించాలి



**కోదాడ,జూన్10(ప్రజాదర్బార్):**
శుచి,శుభ్రత తో కూడిన మధ్యాహ్న భోజనాన్ని వేడివేడిగా అందించాలని పాఠశాల ఆవరణలో టాయిలెట్స్ ను పరిశుభ్రంగా ఉంచాలని మంగళవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహణ కార్మికులకు, శానిటేషన్ వర్కర్స్ కు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి సలీం షరీఫ్ ప్రారంభించి మాట్లాడారు. పాఠశాలలు పున: పారంభానికి ముందే మధ్యాహ్న భోజన నిర్వహణ తీరుతన్నులను మరియు పరిసరాల పరిశుభ్రత, పాఠశాల పరిశుభ్రత మరుగుదొడ్ల నిర్వహణపై శిక్షణనిస్తూ ఈ విద్యా సంవత్సరంలో గతం కంటే మెరుగుగా పరిశుభ్రత పైన రుచికరమైన నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని పరిసరాలను పాఠశాల గదులు పాఠశాల ఆభరణం మరుగుదొడ్లు త్రాగునీటి నిర్వహణ మొదలగు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసుకుని విద్యార్థులకు గుణాత్మకమైన,నాణ్యమైన విద్య అందించుటకు అందరూ తోడ్పడాలని ప్రధానోపాధ్యాయులు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం విద్యార్థుల నమోదు పెంచుటకు తోడ్పాటు అందించాలని ఆ దిశగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉసుకుల రామారావు, జి రాజు, డి వెంకటేశ్వర్లు,రిసోర్స్ పర్సన్ ఆజిముద్దీన్, పాఠశాల వంట నిర్వాహకులు,శానిటేషన్ వర్కర్లు, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను పరామర్శించిన చైర్మన్

**నిజాంసాగర్ (జుక్కల్) జూన్ 10, ప్రజాదర్బార్:**
జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అనారోగ్యానికి గురై ఆసుపత్రి లో చికిత్స పొంది కోలుకొని డిశ్చార్జ్ అయి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న సమాచారం తెలుసుకుని మంగళవారం నివాస గృహానికి వెళ్లి ఎమ్మెల్యేను రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా.రియాజ్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు చైర్మన్ పుష్ప గుచ్ఛాన్నిఅందించారు.తర్వాత ఎమ్మెల్యే ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.



# చదువుతోపాటు నైపుణ్యం తప్పనిసరి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**ముగిసిన టెక్నికల్ టీచర్స్ కోర్సు**

**ప్రజాదర్బార్, కరీంనగర్ బ్యూరో:**
చదువుతోపాటు నైపుణ్యం తప్పనిసరి అని, అప్పుడే ఎంచుకున్న రంగంలో విజయం సాధిస్తారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో 42 రోజులుగా నిర్వహిస్తున్న టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ కోర్స్ ముగింపు కార్యక్రమం మంకమ్మ తోటలోని ప్రభుత్వ (ధన్గర్ వాడి) పాఠశాలలో మంగళవారం జరిగింది. టైలరింగ్, డ్రాయింగ్, ఎంబ్రాయిడరీ విభాగాల్లో శిక్షణ పొందిన 769 మంది సిద్ధం చేసిన పలు రకాల ఆర్ట్ క్రాఫ్ట్, డ్రెస్ మెటీరియల్, పెయింటింగ్స్ తో ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్ తిలకించిన కలెక్టర్ శిక్షణ పొందిన వారి సృజనాత్మకతను అభినందించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు జిల్లాల్లో విద్యాశాఖ ఆధ్వర్యంలో టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ కోర్స్ శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇందులో కరీంనగర్ జిల్లాలో కూడా ఉందని, 769 మంది శిక్షణకు హాజరయ్యారని తెలిపారు. ఇక్కడ నేర్చుకున్న మెళకువలతో నైపుణ్యాన్ని






కొనసాగించాలని అన్నారు. అంగన్వాడి, బాలసదన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కావలసిన డ్రెస్ మెటీరియల్ కుట్టి ఇవ్వడం ద్వారా టైలరింగ్ లో నైపుణ్యం సాధించడంతో పాటు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సాయం చేసిన వాళ్లు కూడా అవుతారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు కావలసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కూడా శిక్షణ పొందిన వారు తయారు చేయవచ్చని సూచించారు. ఆర్ట్ క్రాఫ్ట్ లో నైపుణ్యం ఉన్నవారు జీవితంలో తప్పకుండా విజయం సాధిస్తారని తెలిపారు. నేటి రోజుల్లో చదువు మాత్రమే కాకుండా జీవన నైపుణ్యం తప్పనిసరిగా మారిందని అన్నారు. టెక్నికల్ రంగానికి ఎంతో విలువ ఉందని తెలిపారు. అనంతరం కోర్సును విజయవంతంగా పూర్తి చేసి ప్రతిభ చాటిన వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డి.ఈ.ఓ ఆంజనేయులు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, సూపరింటెండెంట్ నరసింహ స్వామి, ఏసీజీ సంధ్యారాణి, కోర్స్ డైరెక్టర్ రామస్వామి, కోఆర్డినేటర్లు మిల్కూరి శ్రీనివాస్, నాగేశ్వరరావు, ధన్గర్ వాడి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల, ప్రమోద, కేఎస్.అనంతాచార్య, గాజుల రవీందర్ పాల్గొన్నారు.

## ఘనంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు

# జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు

**ప్రజాదర్బార్, కరీంనగర్:**
బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదినన్ను బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ లోని వృద్ధుల ఆశ్రమంలో బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘాల నాయకులు జాజుల జన్మదినాన్ని పురస్క రించుకొని జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ నాయ కులు వృద్ధులకు పండ్లు మరియు బ్రెడ్ పంపినిచేశారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ శ్రీనివాస్ గౌడ్ తన పోరాటాలతో బీసీ విద్యార్థులకు బోధన రుసుము తోపాటు సంక్షేమ వసతి గృహాలు ఏర్పాటుకు కృషిచేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ కూలజన చేసేలా పోరాటం చేశారని





అన్నారు. అలాగే జనాభా దామాషా ప్రకారం చట్ట సభల్లో బీసీల ప్రతినిత్యం కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నారని తెలిపారు. అందరి ఆదరాభిమానాలతో వారు నేడు నూరేళ్ళు జీవించి బీసీల హక్కు లపై పోరాటం చేస్తూ చట్ట సభల్లో అడుగు పెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, జిల్లా ఉపాధ్య క్షులు కాయితోజు బ్రహ్మచారి, మంతెన కిరణ్,బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్, కుసుంబ ఆదర్శ్ బీసీ సంక్షేమ అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం తయారు చేయాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**ప్రజాదర్బార్, కరీంనగర్, బ్యూరో:**
ప్రభుత్వ వసతి గృహల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని తయారు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వంట చేసే సిబ్బందికి సూచించారు. జిల్లాలోని అన్ని కేజీబీవీలు, బాలికల రెసిడెన్షియల్ హాస్టళ్లలో వంట చేసే 90 మంది సిబ్బందికి రామడుగు మండలం వెదిర గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై సిబ్బంది వంట చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. శిక్షణలో భాగంగా వంట సిబ్బంది తయారుచేసిన భోజనాన్ని రుచి చూశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వంట సిబ్బంది వ్యక్తిగతంగా పరిశుభ్రత పాటిస్తూ వంటగది పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వంట చేసేందుకు పరిశుభ్రమైన నీరు వాడాలని, నాణ్యతతో కూడిన భోజనం తయారు చేయాలని అన్నారు.

డైట్ మెనూలో పేర్కొన్న విధంగా వివిధ రకాల పిండి వంటలు, పలహారం వంటివి రుచికరంగా చేయాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న ప్రకారం వంట చేయాలని సూచించారు. కేజీబీవీలలో స్థలం ఉన్నందున వంటకు ఉపయోగకరమైన కరివేపా వంటి మొక్కలు నాటాలని, స్వీట్ పొటాటో వంటి పాదులు వేయాలని, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజేశ్వరి, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, కేజీబీవీ ప్రిన్సిపాల్ కవిత పాల్గొన్నారు.





# ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**శాయంపేట, జూన్ 10 ప్రజాదర్బార్ :**
ప్రగతి సింగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు గా కూరాకుల రాజు ఇటీవలే ఎన్నిక కాగా, మంగళవారం మర్యాదపూర్వకంగా ఎస్సై జక్కుల పరమేష్ ని కలిసి శాలువతో సన్మానించారు. పార్టీలకతీతంగా న్యాయబద్దంగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. శాంతి భద్రతలను పరిరక్షించాలని కోరారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోరే రాజయ్య, మోరే శీను, వైద్యుల ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




### ముగిసిన ఐ వి హై నరేన్ క్రికెట్ అకాడమీ

# (సమ్మర్ క్యాంప్) వేసవి శిక్షణ శిబిరం

**ప్రజాదర్బార్, కరీంనగర్:**
కరీంనగర్, సీతారాంపూర్ లోని ఐ వి హై ఇంటర్నేషనల్ (సి బి ఎస్ ఈ) పాఠశాలలో నిర్వహించిన సమ్మర్ క్రికెట్ క్యాంప్ మంగళవారం ముగిసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు పసుల మహేష్ , కో చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులు సద్వినియోగం చేసుకునేలా పాఠశాలలో సమ్మర్ క్యాంపు ప్రారంభించామని, విద్యార్థులు కేవలం విద్యకే పరిమితం కాకుండా పలు రంగాలలో రాణించడం ద్వారా వారిలో మానసిక ఎదుగుదల పెరుగుతుందని వా రు పేర్కొన్నారు. దాదాపు 80 మందికి పైగా విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకుని ఉత్సాహంగా క్రికెట్ ఆడారని వారు తెలిపారు. పాల్గొన్న విద్యార్థులకు పాఠశాల యజమాన్యం




సర్టిఫికెట్లు , జ్ఞాపికలను అందజేశారు. ఈ క్యాంపులో పాల్గొన్న కోచ్, నరేన్, పి పి టి ఎ,సెక్రటరీ గౌతమ్ రెడ్డి,అనూప్ తదితరులు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

### పెంచిన బస్ పాస్ ఛార్జీలను

# వెంటనే తగ్గించాలి

**రావుల తిరుమల్ రెడ్డి**

**BRSV జనగామ జిల్లా కో ఆర్డినేటర్డినేటర్**



**ప్రజాదర్బార్, జనగామ జూన్ 10:**
బస్సు పాస్ ధరలను పెంచి విద్యార్థులపై చిరుఉద్యోగుల పై మరియు ప్రజలపై ఆర్థిక బారాన్ని మోపడం సరికాదు తెలంగాణ ప్రజలను దోచుకోని మీ అనుభవం, అవగాహనలేని ప్రభుత్వాన్ని నడపడం సిగ్గుచేటు వెంటనే పెంచిన బస్సు పాస్ ధరలను తగ్గించకుంటే BRSV ఆధ్వర్యంలో ఉద్యమం తప్పదు.

### భూ సమస్యలపై వచ్చిన

# ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేస్తాం

**జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి**



**మహబూబునగర్, ప్రజాదర్బార్, జూన్ 10:**
అర్బన్ తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను వీలైనంత తొందరగా విచారణ జరిపి పరిష్కరించాలని అన్నారు. వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని, భూ భారతి చట్టం ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో అర్బన్ తాసిల్దార్ గన్సీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరుగురు సీఐల బదిలీ




**ప్రజాదర్బార్(వరంగల్ క్రైమ్)జూన్ 10:**
వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్ల లో విధులు నిర్వహిస్తున్న ఆరుగురు సీఐలను బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్ లో సీఐగా విధులు నిర్వహిస్తున్న ఏం.రంజిత్ కుమార్ సుబేదారి పోలిస్ స్టేషన్ కు బదిలీ కాగా సుబేదారి పోలీస్ స్టేషన్ నుంచి పి.సత్యనారాయణరెడ్డి టాస్క్ ఫోర్స్ వరంగల్ కు, సిసిఎస్ వరంగల్ పోలీస్ స్టేషన్ నుంచి ఎం. శివకుమార్ హనుమకొండ పోలీస్ స్టేషన్ కు, హనుమకొండ పోలీస్ స్టేషన్ నుంచి వై సతీష్ సిఎస్ బి వరంగల్ కు, సిఎస్ బి వరంగల్ పోలీస్ స్టేషన్ నుంచి జె.సురేష్ ఏనుమాముల పోలీస్ స్టేషన్ కు, ఇనుమముల పోలీస్ స్టేషన్ నుంచి ఏ రాఘవేందర్ సిసిఎస్ వరంగల్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు.

### 12న తెలంగాణ ఎస్. సి., ఎస్. టి కమిషన్ చైర్మన్

## బక్కి వెంకటయ్య అండ్ సభ్యులు జిల్లాకు రాక

### జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

**(ప్రజాదర్బార్/ మహబూబునగర్)**

తెలంగాణ ఎస్సీ, ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అండ్ కమిషన్ సభ్యులు జూన్ 12న జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి తెలిపారు. జూన్ 11న జిల్లాకు చేరుకుని రాత్రి బస చేస్తారని తెలిపారు. తెలంగాణ ఎస్సీ, ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు కుసురం నీలాదేవి, రాంబాబు నాయక్, వంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణిగుంట్ల ప్రవీణ్ లు ఈనెల 12న కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు భూ, అత్యాచార సమస్యలపై సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. భోజనం అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సమీక్ష నిర్వహించి, సాయంత్రం 4:30 గంటలకు పోలేపల్లి సజ్జు ను సందర్శించ నున్నట్లు తెలిపారు.

### ఆర్మీ మహిళా డిగ్రీ కళాశాలలో

# అడ్మిషన్లు ప్రారంభం

**యాదాద్రి(బీబీనగర్) జూన్ 10 (ప్రజాదర్బార్)**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఆర్మీ మహిళా డిగ్రీ కళాశాల, భువనగిరి యందు (ప్రస్తుతం ఘటకేసర్ లోని అంకుశాపూర్ వద్ద ప్రిన్స్టన్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న) 2025-26 సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమైనవని, అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే శ్రీలత తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం 2025 లో పాసైన అభ్యర్థులు వారి అప్లికేషన్లు నేరుగా కళాశాలలో ఈనెల 23వ తేదీలోగా సమర్పించగలరని, దరఖాస్తులు చేసుకోవడానికి పదవ తరగతి మార్కుల మెమో, ఇంటర్ మార్కుల మేమో, టి సి, బోనఫైడ్, ఆధార్ కార్డ్, ఆదాయ ధృవీకరణపత్రం (1ъ1-2025 తరవాతది ) కుల ధృవీకరణ పత్రం, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు (5) కళాశాలలో సమర్పించాలని తెలియజేశారు. కళాశాలలో ఎంపీసీ, ఎం ఎస్ సి ఎస్, ఎం జెడ్ సి, బి జెడ్ సి, బి ఎ, బి కం(జి) బీకాం (సి ఏ) గ్రూపులు కలవు. డిగ్రీతో పాటు కళాశాలలో ఎన్సిసి, ఎన్ఎస్ఎస్, యుపిఎస్సి కోచింగ్ వంటి అదనపు ప్రత్యేకతలు కలవని తెలియజేశారు.

### ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో

## ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా క్రీడల శాఖాధికారి, శ్రీ యం.సర్దార్ సింగ్**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 10(ప్రజాదర్బార్):**

రాష్ట్ర క్రీడల డైరెక్టర్ ఆదేశాల ప్రకారం తెలంగాణా రాష్ట్ర క్రీడా పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ క్రీడా పాఠశాలల్లో 4వ తరగతి లో ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థినీ విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారని జిల్లా క్రీడల శాఖాధికారి, శ్రీ యం.సర్దార్ సింగ్ గారు ఒక ప్రకటనలో తెలిపినారు. జూన్ 7 నుంచి ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలవుతుందని, విద్యార్థినీ విద్యార్థులు www.tgss.telangana.gov.in వెబ్సైట్లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ములుగు జిల్లా స్థాయిలో నిర్వహించే ఎంపికలో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకొని, ఐడి %acknowledgement% ఉన్నవారే ఈ జిల్లా స్థాయి ఎంపికలో పాల్గొనడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.

**అర్హతలు :**

ఎత్తు, బరువు, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, మెడిసిన్ బాల్ పుట్, 800 మీటర్ల పరుగు 6x10 మీటర్ షటిల్ రన్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటి టెస్ట్ & మెడికల్ టెస్ట్. తేది: 15-06-2025 వరకు సాయంత్రం 5:00 గం,, ల లోపు విద్యార్థిని విద్యార్థులు నమోదు చేసుకో గలరు. పూర్తి వివరాలకు సెల్. 7330326241 ను సంప్రదించగలరనీ పేర్కొన్నారు.

### టిపిసిసి విస్తరణలో

## దైద రవీందర్కు దక్కిన అవకాశం

**కాంగ్రెస్ పార్టీ నా కృషిని గుర్తించింది - దైద**



**నకిరేకల్ జూన్ 10 (ప్రజాదర్బార్)**

కాంగ్రెస్ పార్టీ తను పార్టీకి చేసిన సేవను కృషిని గుర్తించి తనను టీపీసీసీ కార్యదర్శిగా ఎన్నికల చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దైద మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందని అనడానికి తన ఎన్నికే నిదర్శనమని అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటూ వారిలో మనోధైర్యాన్ని నింపుతూ తన వంతు కృషి చేశానని తన ఎన్నికల సహకరించిన ఏఐసీసీ నాయకులకు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. టీపీసీసీ కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

### కాలనీ సమస్యలపై

## కార్పొరేటర్ పాదయాత్ర



**మౌలాలి, జూన్10(ప్రజా దర్బార్ )**

మౌలాలి డివిజన్ పరిధిలోని సుధా నగర్ లో సిసి రోడ్ల నిమిత్తం స్థానిక కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ అధికారులతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ మధురిమ, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్, కాలనీ ప్రెసిడెంట్ అప్పారావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనం 25000లకు పెంచాలని బీఎంస్ ధర్నా

**ప్రజాదర్బార్,కరీంనగర్:**

భారతీయ మజ్దూర్ సంఘ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకుమంగళవారం రోజున కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి కి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పసుల శ్రవణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల జీవోలను వెంటనే సవరించి కార్మికుల కనీస వేతనం 25000 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు., భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నుండి అక్రమంగా నిధులు స్వాహా చేసిన వారిని శిక్షించి, బి ఓ సి బోర్డును ప్రక్షాళన చేసి కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరారు. అదే విధంగా ఈపీఎఫ్ 95 కనీస పెన్షన్ 1000 నుండి రూపాయలు ఐదువేలకు పెంచాలని, మరియు అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటుచేసి ఈఎస్ఐ,పిఎఫ్ కల్పించాలని పేర్కొన్నారు కరీంనగర్ జిల్లా కేంద్రంలో వంద పడకలతో ఈస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేసి కార్మికులకు ఆధునిక వైద్యం అందించాలని పేర్కొన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇస్తామన్న 12 000వేల రూపాయలు వెంటనే చెల్లించానని డిమాండ్ చేశారు లేని పక్షంలో కార్మికుల పక్షాన పెద్ద ఎత్తున రాబోవు కాలంలో




ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి రేణిగుంట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిరోజ్ నగర్లో చట్టాలు ఎవరికి వర్తించవా?

**యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు కబ్జాలు**



**మాడుగుల జూన్ 10 (ప్రజా దర్బార్)**

మాడుగుల మండలంలోని ఫిరోజ్నగర్ గ్రామ పంచాయతీ లో ఎవరికి వారుగా ఆక్రమణలకు పాల్పడుతూ ప్రభుత్వ చట్టాలను ఉల్లంఘిస్తూ మేమే రాజులం అన్న చందంగా వ్యవహరిస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి గాని మండల పరిషత్ అధికారి వారిపై చర్యలు తీసుకునేందుకు జంకు తుండడం వేలకోట్ల డాలర్ల ప్రశ్నగా మిగిలింది. ఫిరోజ్ నగర్ గ్రామంలో 479 సర్వే నెంబర్లు ఎలాంటి సేద్యం మరియు నిర్మాణాలు చేపట్టవద్దని 145 సెక్షన్ విధించిన యదేచ్ఛగా అక్రమ ఇండ్ల నిర్మాణం జరుగుతూనే ఉంది.గ్రామపంచాయతీ పాత పాలకవర్గం గ్రామంలో ప్రభుత్వ నిధులతో మంజూరైన గ్రామపంచాయతీ నిర్మాణం స్థల సేకరణ సేకరించి ఖడీలు పాతగా మళ్లీ అదే స్థలంలో దొడ్డి వేసుకునేందుకు గ్రామంలోని ఓ మాజీ ప్రజాప్రతినిధి గ్రామంలో పెత్తనం చెలాయించే కొందరి అండదండలతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఫిరోజ్ నగర్లో జరుగుతున్న భూ ఆక్రమణలు నిర్మాణాల పై అధికారులు లాలూచీకి పాల్పడకుండా ఎప్పటికప్పుడు అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని లేకుంటే ఆ గ్రామంలో జరిగే గొడవలను ఉన్నందున మొక్కలోని ఆ గ్రామంలో సమస్యలను పరిష్కరించేందుకు పోలీస్ రెవిన్యూ మండల పరిషత్ అధికారులు సమన్వయంత పనిచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు

### 11,12తేదీలలో బాల కార్మికులను గుర్తించే

# ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి

**కార్మిక శాఖ, పోలీసు, సంబంధిత శాఖలు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి తనిఖీలు నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి**

**(ప్రజాదర్బార్/ మహబూబునగర్)**

ఈనెల 11, 12 తేదీలలో బాల కార్మికులను గుర్తించి పునరావాసం కల్పించేందుకు కార్మిక శాఖ, పోలీసు, తదితర సంబంధిత శాఖలు సంయుక్తంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టి తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశించారు. ఇందుకు మూడు టీంలు ఏర్పాటు చేసి జిల్లాలో 14 సంవత్సరాల లోపు బాల కార్మికులు, 14 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వయసున్న కౌమారదశ బాలలు హాట్స్పాట్ ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. కర్మాగారాలు, పారిశ్రామిక యూనిట్లు, ఇటుక బట్టీలు, కోళ్ల ఫారాలు, హొటళ్లలో వలస కుటుంబాలకు చెందిన బాల కార్మికులు పనిచేస్తారని, సంబంధిత యాజమాన్యం వ్యక్తులపై బాల, కౌమార బాల కార్మికుల చట్టం 2016 అనుసరించి వివిధ సెక్షన్ల ద్వారా చట్టపరంగా రెండు సంవత్సరాలు వరకు జైలు శిక్ష, జరుమాల విధించవచ్చని తెలిపారు. బాల కార్మికులను రక్షించి స్టేట్ హోంలో అప్పగించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు.

విద్య, వైద్య సదుపాయాలు అందించాలని తెలిపారు. వలస కుటుంబాలు పనిచేస్తున్న ప్రదేశాలలో వారి పిల్లలకు అంగన్వాడీల ద్వారా పోషకాహారం అందించాలని అన్నారు.



1098 చైల్డ్ లైన్ నెంబర్ కు కూడా సమాచారం అందించిన అధికారులు జరగను తీసుకుంటారని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్, డి.సి.ఆర్.బి.డి. ఎస్ పి రమణ రెడ్డి, డి.ఆర్.డి.ఓ నరసింహులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ప్రతాప్, డి.ఈ.ఓ ప్రవీణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ఎన్జీవోలు పాల్గొన్నారు.

# పెంచిన విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలు వెంటనే తగ్గించాలి



**తాండూర్ జూన్ 10( ప్రజా దర్బార్ )**

తెలంగాణలో రాష్ట్రంలో పెంచిన విద్యార్థుల యొక్క బస్సు పాసుల చార్జీలు తగ్గించాలని స్థానిక తాండూర్ డిపో సూపర్డెంట్ కి విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాలు కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కే ఎన్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ చంద్రప్ప, పిడిఎస్యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదర్శన్, తెలంగాణ ఉద్యమకారుల ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సంజయ్ గౌడ్ లు మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల బస్సు పాసు యొక్క చార్జీలు పెంచడం వల్ల పేద, బడుగు బలహీన ,వర్గాల విద్యార్థుల పైన భారం పడుతుందని వీటిని తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం 1150 ఉన్న స్టూడెంట్స్ పాస్ ఆర్డినరీ బస్సు రేట్లు 1400కు పెంచడం మరియు 1300 ఉన్న మెట్రో ఎక్స్ప్రెస్ పాసులను 1600లకు పెంచడం దానితోపాటు 1450 ఉన్న మెట్రో డీలక్స్ పాసు 1800 పెంచడం విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు బస్సు పాసు చార్జీలు పెంచడం పేద, బడుగు, బలహీన విద్యార్థుల పైన భారం పడుతుందని అన్నారు.

విద్యా భరోసా కార్డు ,ఐదు లక్షలు ప్రతి విద్యార్థిని విద్యార్థికి ఫ్రీ ఇంటర్నెట్ సౌకర్యం , ప్రతి మండలానికి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన పాఠశాల ఏర్పాటు చేయాలని పేద విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య..!

**జూలూరుపాడు (ప్రజాదర్బార్) జూన్ 10:**

మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నీరజ్ రఘు వంశీ, తండ్రి పేరు భగవత్, 21 సంవత్సరములు మరియు ఆల్ఫా రఘు వంశీ, 20 సంవత్సరములు, భార్యాభర్తలు. ఇరువురు గత పది రోజుల క్రితం మధ్యప్రదేశ్ రాష్ట్రం నుండి కూలి పనుల కొరకు పడమటి నర్సాపురం గ్రామానికి వచ్చారు. అదే గ్రామానికి చెందిన చలపతిరావు పామాయిల్ తోటలో కూలి పనులు చేసుకుంటున్నారు. అయితే గత రాత్రి నీరజ్ అతిగా మద్యం సేవించి ఇంటికి రాగా, ఎందుకు ఇంత మద్యం తాగినావు అని భార్య అల్ప రఘువంశి మృతుడిని అడిగినందుకు. భార్యతో గొడవపడినాడు. కోపంతో భార్య ఇంట్లో నుండి బయటకు వెళ్లిపోగా, మనస్థాపం చెందిన నీరజ్ ఇంట్లో ఎవరు లేని సమయం చూసి చీరతో ఫ్యాన్కు ఉరివేసుకొని మరణించినాడు. ఉదయం ఇంటికి వచ్చిన భార్య ఈ విషయాన్ని



చూసి చుట్టుపక్కల వారికి తెలియపరిచి వారి సాయంతో మృతదేహాన్ని కిందికి దింపినది.

మద్యం మత్తులో మనస్థాపానికి గురైన తన భర్త నీరజ్ చీరతో ఫ్యాన్ కు ఉరి వేసుకుని మరణించినాడని తన భర్త మృతి పై ఎలాంటి అనుమానం లేదని మృతుడి భార్య అల్ఫా రఘువంషి ఫిర్యాదు ఇవ్వగా జూలూరుపాడు హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వరరావు కేసు నమోదు చేయనైనది.

# 'సాక్షి' కార్యాయాలపై దాడి అప్రజాస్వామికం

**ఏపీ ప్రభుత్వం తీరు మార్చుకోవాలని**
**టీయూడబ్ల్యూజే ఐజేయూ హెచ్చరిక**
**కొమ్మినేని అరెస్టు గర్హనీయం**



**ప్రజాదర్బార్, కరీంనగర్, బ్యూరో:**
ఏపీలో సాక్షి దినపత్రిక, టీవీ చానళ్ల కార్యాలయాలపై టీడీపీ ప్రభుత్వం కక్షపూరిత చర్యలు అప్రజాస్వామికమని, మీడియా స్వేచ్ఛను హరించడం రాజ్యాంగ విరుద్ధమని టీయుడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్,కొయ్యడ చంద్రశేఖర్, సాక్షి దినపత్రిక ఉమ్మడి జిల్లా బ్యూరో ఇన్‌చార్జ్ భాషబోయిన అనిల్‌కుమార్‌లు అన్నారు. మంగళవారం పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో ఏపీలో సాక్షి కార్యాలయాలపై దాడులు, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టును నిరసిస్తూ.. కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలువురు సీనియర్ జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీలో ప్రభుత్వం మీడియాపై కక్ష సాధింపులను తీవ్రంగా ఖండించారు. ఇటీవల ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి మీద కేసులు బనాయించడం, తాజాగా కొమ్మినేని శ్రీనివాసరావును అరెస్టు చేయడం, సాక్షి కార్యాలయాలపై దాడులకు పాల్పడటం భావప్రకటన స్వేచ్ఛకు విఘాతం కలిగించే విధంగా ఉందని మండిపడ్డారు. ఏపీ పోలీసులు పరిధి దాటి వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వాలు చెప్పిన విధంగా కాకుండా రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాల్సిన పోలీసులు అతిథిగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలకు తిలోదకాలు ఇచ్చేలా ఉన్న ఏపీ ప్రభుత్వ చర్యలను దేశవ్యాప్తంగా మీడియా ప్రతినిధులు తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. ఏపీ సర్కారు పత్రికా కార్యాలయాలపై, మీడియా ప్రతినిధులపై దాడులు ఇలా కొనసాగిస్తే అదే స్థాయిలో నిరసనలు చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసనలో టీయూడబ్లూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్, రాష్ట్ర మెడికల్ కమిటీ సభ్యులు బల్మూరి విజయసింహారావు, ఎన్ మహేంద్ర చారి రాష్ట్ర దాడుల కమిటీ సభ్యులు ఈద మధుకర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఏలేటి శైలేందర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ నర్సింగం జక్కుల సుమ బి సతీష్ జీఎస్ ఆనంద్‌తో పాటు సీనియర్ జర్నలిస్టులు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వృత్తి హక్కులు నాయి బ్రాహ్మణులకే కేటాయించాలి

**ప్రత్యేక జీవో జారీ చేయాలి**
**మంత్రి పొన్నం ప్రభాకర్‌కు నాయి బ్రాహ్మణుల సంఘం వినతి**



**ఖమ్మం ప్రతినిధి**
**జూన్ 10 (ప్రజాదర్బార్) :**
అనాదిగా నాయి బ్రాహ్మణులు (మంగలి) కులవృత్తినే నమ్ముకుని సమాజానికి మేలుకరంగా పనిచేస్తూ కుటుంబ పోషణతో జీవనం కొనసాగిస్తున్నామని, కొన్ని కార్పొరేట్ శక్తులు మా కులవృత్తులను కొల్లగొట్టి మా జీవనోపాధిని దెబ్బతీయాలని చూస్తున్నాయని, నాయి బ్రాహ్మణ కులవృత్తి(మంగలి) నాయి బ్రాహ్మణులకే చెందునట్లుగా ప్రత్యేకమైన జీవో జారీచేసి న్యాయం చేయాలని ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం బీసీ సంక్షేమశాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ మాట్లాడుతూ.. నాయి బ్రాహ్మణులు (మంగలి) తరతరులుగా కులవృత్తి చేస్తూ జీవనం సాగిస్తున్నామన్నారు. దేవాలయంలో దేవుడి మేల్కొలుపు, సన్నాయి మేళముతో, పెళ్లి శుభకార్యాల్లో మైలపోలు, పుట్టువెంట్రుకలు, కర్మలు, కేశఖండన ఇలా ప్రతి ఒక్కరికి శుద్ధి, శుభ్రదతతో హెయిర్ కటింగ్, షేవింగ్స్‌తో అందంగా తయారు చేస్తున్నామన్నారు. ఈ జీవన ప్రయాణంలో ఎన్ని కష్టాలు, అవమానాలొచ్చిన అదేవృత్తిని నమ్ముకొని, కొన్ని వేల కుటుంబాలు జీవనం సాగిస్తున్నామన్నారు. పిల్లల చదువులు, కుటుంబ పోషణ కష్టమౌతున్న ఈ తరుణంలో ప్రభుత్వాలు కులవృత్తులు కాపాడుతాం అంటూనే మరో వైపు ఇతర కులస్తులకు మా మంగళ కులవృత్తి ఐనా సెలూన్ షాప్స్ పెట్టుకొనుటకు ట్రేడ్ లైసెన్స్ ఇవ్వడం వలన పెద్ద షాపులు ఏర్పాటు చేసి మా జీవనోపాధిని కొల్లగొడుతున్నారు. వెంటనే కార్పొరేట్ షాప్స్ తొలగించి మాకు న్యాయం చేయాలన్నారు. నాయి బ్రాహ్మణులు పెట్టుబడులు పెట్టుకోలేక చాలా దుర్భరమైన జీవితం కొనసాగిస్తున్నారన్నారు. షాపుల కిరాయిలు కట్టుకోలేక, కుటుంబ పోషణ చేయలేక మాకు చావే శరణ్యం అనే స్థితి లో ఉన్నామన్నారు.

ప్రభుత్వాలు, అధికారులు, చదువుకున్న విద్యావంతులు, మేధావులు సకల జనులకు మా మంగళ కులవృత్తితో మీకు సేవ చేస్తూ జీవిస్తున్నాం. మా కులవృత్తిని మాకే చెందే విదంగా పేటెంట్ హక్కు కల్పించి వేల కుటుంబాలను కాపాడాలని కోరారు. నాయి బ్రాహ్మణులు వృత్తి హక్కులు కలిగే విధంగా జీఓ జారీ చేయాలని, కార్పొరేట్ సెలూన్ షాప్స్ తొలిగించాలని, షెడ్యూలు కులాల జాబితాలో చేర్చాలని, ఖమ్మంలో నాయి బ్రాహ్మణ ఆత్మ గౌరవ భవనం కొరకు స్థలం కేటాయించాలని నగర అధ్యక్షులు యలమందల జగదీష్ కోరారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ, సభ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన లబ్ధిదారులకే

# ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**మాజీ ఎంపిటిసి పోరిక విజయ్ రామ్**




**ములుగు, జూన్ 10(ప్రజాదర్బార్):**
మదనపల్లిలో నిజమైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని మాజీ ఎంపిటిసి పోరిక విజయ్ రామ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ఎం పి డి ఓ లను కలిసి నిజమైన లబ్ధిదారులను గుర్తించి అర్హులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. మదనపల్లి గ్రామంలో 100% లబ్ధిదారులను గుర్తించండలో ఇందిరమ్మ కమిటీ మెంబర్లు విఫలమయ్యారని మాజీ ఎంపిటిసి పోరిక విజయ్ రామ్ అన్నారు. గ్రామంలో ఇల్లు కాలిపోయిన వారిని, వరదలకు ఇండ్లు కొట్టుకోపోయిన వారిని, గత 40 సంవత్సరాల నుండి పరాయి%శీ%డ్లలో కిరాయికి నివాసం ఉన్న వాళ్ళని ఇందిరమ్మ కమిటీ మెంబర్లు గుర్తించకపోవడం విడ్డూరంగా ఉందని ఎంపీటీసీ పోరిక విజయ్ రామ్ నాయక్ అన్నారు,కమిటీ మెంబర్లు ఇచ్చిన లిస్టుని ఫైనల్ కాకుండా అధికార యంత్రాంగం కూడా పరిశీలించి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని అన్నారు. ములుగుకి కూతవేటు దూరంలో ఉన్న ప్రస్తుత మహబూబాద్ ఎంపీ బలరాం నాయక్ సొంత గ్రామం మంత్రి సీతక్క చదువుకున్న గ్రామం తన సొంత గ్రామానికి 14 ఇండ్లను మంజూరు చేయడం, ఆశ్చర్యంగా ఉందని,గత 15 సంవత్సరాలుగా మదనపల్లి గ్రామానికి కనీసం ఒక్క ఇల్లును కూడా మంజూరు చేయకపోవడాన్నీ గుర్తించి దయచేసి మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్ లు స్పందించి గ్రామానికి 80 ఇండ్లను మంజూరు చేయాలని ఎంపీటీసీ పోరిక విజయ్ రామ్ నాయక్ కోరారు.

ఈ కార్యక్రమంలో పొలబోయిన చంటి, భూక్య రాహుల్, చిలపాక ఆనంద్, బలుగూరి కళ్యాణ్, అజ్మీర వినోద్, బంక ప్రభాకర్, బలుగురి విజయ్, పవన్, భూక్య రవి, పోరిక నాగరాజ్, మూడు రాజు, ప్రశాంత్ చిరంజీవి, ప్రభాస్, తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ అధికారుల పాలనలో సమస్యలు పట్టించుకోని వేళ



**ఆమనగల్ ప్రతినిధి**
**జూన్ 10 ప్రజా దర్బార్**
గ్రామ పంచాయితీ ఆకుతోట పెల్లి గ్రామానికి వెళుతున్న రహదారి గుంతలతో రోడ్డు ప్రజలు నడవడానికి కూడా ఇబ్బందిగా ఉన్న ఆ గ్రామానికి ఎల్లవేళలా బస్సుల రాకపోకలు ప్రయాణించినప్పుడు శాఖబ్జాల్ కమాన్ పట్టీలు పట్టిలు విరుగుచున్నవి కావున తగు జాగ్రత్త తీసుకోగలరు ప్రజలు కోరుతున్నారు బస్సుల చాలా ఇబ్బందిగా ఆటో నడిపే వారు ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్న టు వేకిల్ వాహన ప్రయాణికులు రాత్రి వేళలో అనేకమంది ఆక్సిడెంట్లకు గురి అవుతున్న స్థానిక నాయకులు గానీ మరియు యువజన సంఘాలు గాని ప్రభుత్వం పరిపాలన విధానాలలో ఎలా చేయాలో స్పెషల్ అధికారులకు ధారా దత్తం చేసినారు కానీ ఎవరు పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ప్రజలు ఆరోపిస్తున్నారు ప్రజా నాయకులు పదవులు ఉన్నంతవరకే సమస్యలు పట్టించుకోవడం జరుగుతుందని పదవి పోయిన తర్వాత పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు కావున సంబంధిత స్పెషల్ అధికారులు కానీ పట్టించుకోని రోడ్డుయందున్న గుంతల్లో తాత్కాలికంగా మొరం వేయించి రాకపోకల సౌకర్యం కల్పించగలరని గ్రామ ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు వెంటనే చర్యకు ని రవాణా సౌకర్యం గా ఉన్నటు వంటి బస్సులకు సౌకర్యంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



**ఈవీఎం, వేర్ హౌజ్‌ను పరిశీలించిన**

# రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి



**యాదాద్రి(భువనగిరి) జూన్ 10 (ప్రజాదర్బార్)**
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ లో గల ఈవీఎం, వేర్ హౌజ్ ను రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంత రావు తో కలిసి మంగళవారం పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం వేర్ హౌజ్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సి ఈ ఓ సూచించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జల కుమారి, డిటి సురేష్ బాబు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# యోగా ఆరోగ్యానికి మేలు

**ఎంఈఓ సైదా నాయక్**

**చిట్యాల జూన్ 10 (ప్రజా దర్బార్)**
నిత్యం యోగా సాధనతో ఆరోగ్యం మెరుగవుతుందని ఏకాగ్రత పెరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి సైదా నాయక్ అన్నారు.చిట్యాల జడ్పీ హైస్కూల్ లో 11వ అంతర్జాతీయ యోగా మాసరోత్సవాల సందర్భంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆయుష్ డిపార్ట్మెంట్ చిట్యాల హెూమియో డిస్పెన్సరీ ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికులకు నిర్వహించిన యోగా అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రోజువారి దినచర్యలో భాగంగా యోగా సాధనను అలవాటుగా మార్చుకోవాలని యోగా వల్ల గుండె ఆరోగ్యానికి హాని కలిగించే కొలెస్ట్రాల్ హైబీపీ అధిక బరువు కంట్రోల్ చేయడంలో యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. యోగా ఇన్స్ట్రక్టర్ కేబి ప్రసాద్ మాట్లాడుతూ సహజ కండరాల బలం శక్తిని మెరుగ్గా చేసేందుకు నొప్పుల నుండి రిలీఫ్ కోసం యోగా చేయవచ్చని దీనివల్ల కీళ్ల నొప్పులు వెన్నునొప్పి మోకాళ్ళ నొప్పులు తగ్గించడంలో యోగా ఎంతగానో సహాయ పడుతుందని, విద్యార్థులకు పాఠశాలలో కచ్చితంగా యోగ సాధన చేయించడం వల్ల అనేక మంచి ప్రయోజనాలు కలుగుతాయని, ఉత్తమ




ఫలితాలను పొందవచ్చని అన్నారు.అనంతరం హరిత యోగ కార్యక్రమంలో బాగంగా మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో హెచ్. ఎం గోగికారి మాధవి, హెూమియో డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తయ్యిబా కౌసర్ , హెూమియో డిస్పెన్సరీ ఫార్మసిస్ట్ సరిత, మహిళా యోగ ఇన్స్ట్రక్టర్ కన్నబోయిన వైష్ణవి, ఆశా వర్కర్లు సైదమ్మ, జయమ్మ, శైలజ,గీత, రజిత, కవిత, అంగన్వాడి టీచర్ అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## సఖి కేంద్రం ప్రారంభోత్సవ

# ఏర్పాట్లను సిద్ధం చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హనుమకొండ ప్రజాదర్బార్ జూన్ 10:**
నూతనంగా నిర్మించిన సఖి కేంద్రం త్వరలోనే ప్రారంభించే విధంగా ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ లష్కర్ బజార్ లో నూతనంగా నిర్మించిన సఖి కేంద్రం భవనాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. భవన ప్రాంగణంతోపాటు కార్యాలయ గదులను పరిశీలించారు. భవనంలో కార్యాలయాల ఏర్పాటు, వసతుల కల్పన, తుది దశ పనుల గురించి ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, జిల్లా సంక్షేమ అధికారి జయంతిలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవన నిర్మాణ పనులు పూర్తయిన నేపథ్యంలో ప్రారంభోత్సవ ఏర్పాట్లను సిద్ధం చేయాలని అన్నారు. ఇప్పుడున్న చోట నుండి నూతనంగా నిర్మించిన భవనంలోకి సఖి కేంద్రాన్ని తరలించాలన్నారు. సఖి కేంద్రానికి వచ్చే మహిళలకు కార్యాలయం గురించి తెలిసే విధంగా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సఖి కేంద్రం కోఆర్డినేటర్ హైమావతి, ఆర్ అండ్ బి డీఈ గోపికృష్ణ పాల్గొన్నారు.



## టిపిసిసి జనరల్ సెక్రెటరీగా

# చిన్న ముదిరాజ్ నియామకం



**పటాన్ చెరు, జూన్ 10, (ప్రజాదర్బార్):** పటాన్ చెరు నియోజకవర్గ కేంద్రానికి చెందిన పి.బాలమురళీకృష్ణ (చిన్న ముదిరాజ్) టిపిసిసి జనరల్ సెక్రెటరీగా నియమితులయ్యారు. ఆయన మంగళవారం పటాన్ చెరులో మాట్లాడుతూ తనను టిపిసిసి జనరల్ సెక్రెటరీగా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వానికి, రాష్ట్ర నాయకత్వానికి, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పెద్దలు జగ్గన్నకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు అహర్నికల్ కృషి చేస్తానన్నారు. జగ్గన్న ప్రోత్సాహంతోనే నేను ఈ దశకు చేరుకోగలిగానుని ఉన్నారు. నిర్మలా జగ్గారెడ్డి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు.

### సిసి రోడ్డు పనులు నాణ్యతతో పాటు

# త్వరగా పూర్తి చేయాలి

**అల్వాల్, జూన్ 10 (ప్రజాదర్బార్):** సిసి రోడ్డు పనులను నాణ్యతతో పాటు త్వరగా పూర్తిచేయాలని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కాంట్రాక్టర్ ను ఆదేశించారు.



మంగళవారం అల్వాల్ సర్కిల్ అల్వాల్ డివిజన్ పరిధి న్యూ ఎంఈఎస్ కాలనీలో, రంగధాం నగర్ లో కొనసాగుతున్న సిసి రోడ్ పనులను డిఈ ప్రశాంతి , ఎఈ వరుణ్, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ రామారావుతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, సాజిద్, స్థానికులు ఉన్నారు.

# పూర్‌లో ఉచిత ఆరోగ్య శిబిరం

**శాయంపేట, జూన్ 10 ప్రజాదర్బార్** ప్రజ్వల్ సంస్థ ఆధ్వర్యంలో, మెడికవర్ హాస్పిటల్, లయన్స్ క్లబ్ సహకారంతో వసంతపూర్ గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని గ్రామ కార్యకర్త రవిచంద్ర నిర్వహించారు. ఈ ఆరోగ్య శిబిరంలో గుండె పరీక్షలు, రక్త పరీక్షలు, బీపి పరీక్షలు షుగర్ పరీక్షలు రైతులకు చేశారు. ఈ కార్యక్రమానికి శాయంపేట పియు మేనేజర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ ప్రతి ఒక్క రైతు ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ వ్యవసాయం చేసే రైతులు కనుక, పంట సాగు చేసే క్రమంలో తగు



జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవయుగ సొసైటీ అధ్యక్షులు కోసరి గోపాల్, మెడికవర్ కోఆర్డినేటర్ సుమంత్, సంతోష్, ప్రజ్వల్ కార్యకర్తలు భానుమతి, వంశీ, సునీల్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులకు

# నిధులు మంజూరు చేయండి

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

**అల్వాల్, జూన్ 10 (ప్రజాదర్బార్) :** అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, ప్రతిపాదనలు అందజేసి, హిందూ, ముస్లిం స్మశాన వాటికలను అభివృద్ధి పరచి మౌలిక వసతులు కల్పించాలని, మొహరం పండుగ ఏర్పాట్లకు మౌలిక సదుపాయాలు కలిపించాలని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. మంగళవారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను, వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ తో కలిసి అల్వాల్ సర్కిల్ కు సంబంధించిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, శరన్ గిరి, శోభన్ బాబు, బోరా కమ్యూనిటీ ముస్లిం సోదరులు ఉన్నారు.



# పేదలకు అండ ఎర్రజెండా

**సిపిఐ నేతలు భాగం హేమంతరావు, ఎస్కే సాబీర్ పాషా**

**ఆపరేషన్ కాగార్ నరమేధాన్ని ఆపండి**

**నూరేళ్ల ఉత్సాహంతో మరిన్ని పోరాటాలు నిర్వహిద్దాం**

**నేడు ప్రపంచమే కమ్యూనిస్టులను కోరుకుంటోంది**

**ఖనిజ సంపద దోచుకునేందుకే బిజెపి కుట్ర**

**స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి**

**కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల నిలబెట్టుకోవాలి**

**ఏజెన్సీలో పెస చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి**



**చర్ల / భద్రాద్రి కొత్తగూడెం జూన్ 10 ప్రజా దర్బార్** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో సిపిఐ ఇరవై వ మహాసభ చర్ల సంతపాకల ప్రదేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ మహా సభకు ముఖ్య అతిథు లుగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ అరుణ పతా కాన్ని సీనియర్ నాయకులు నూప తిరుపతి ఎగురవేయగా మహాసభ అమరులకు నివా ళులు అర్పించారు. నాటి నుండి నేటి వరకు ఎర్రజెండానే పేదలకు అండగా ఉందని,ఉంటుం దని, నూరేళ్ల ఉత్సాహంతో మరిన్ని సమరశీల పోరాటాలు నిర్వహిద్దామని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యు లు భాగం హేమంతరావుఅన్నారు. అనంతరం భాగం మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం ఎర్రజెండా వందే ళ్ళగా నిరంతరాయంగా అలుపెరగని పోరాటా లు సాగిస్తుందని,ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుదాన్నారు. ప్రపంచం మొత్తం నేడు ఎర్రజెం డ వైపు చూస్తుందని,అనేక దేశంలో నేడు ఎర్ర జెండా రెపరెపలాడుతోందని,రాబోయే రోజు లన్నీ ఎర్రజెండా వే అన్నారు. అటవీ హక్కుల చట్టం,ఉపాధి హామీ చట్టం కమ్యూనిస్టు పార్టీ పోరాటాల వల్లే వచ్చిందని చెప్పారు. ఇంకా అనే క ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని,ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థులు చదువుకునేందుకు కుల ధృవీకరణ పత్రాలు మంజూరు చేయాలని,సాగునీటి ప్రాజెక్టులు మరమ్మతులు చేసి రైతాంగ రెండు పంటలకు సాగు నీరు అం దించాలని, విద్య వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూ పించి ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.

**ఆపరేషన్ కాగార్‌ను తక్షణమే నిలిపివేయాలి**

ఆపరేషన్ కగార్ పేరుతో అడవులలో నరేంద్ర మోడీ,అమిత్ షా లు నరమేధాన్ని చేస్తున్నా రని, మావోయిస్టులు లేకుండా చేస్తే అడవుల్లో ఉన్న విలువైన ఖనిజ సంపదను కారు చౌకగా దోచుకొని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టొచ్చని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. వెంటనే ఆపరేషన్ కంగారును నిలిపివేసి మావోయిస్టు లతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చే శారు. పాకిస్తాన్తో యుద్ధం ఏర్పడినప్పుడు పొరు గు శత్రుదేశంతో చర్చలు జరిపిన బిజెపి ప్రభుత్వం సొంత దేశంలో సిద్ధాంతాల కోసం పోరా డుతున్న మావోయిస్టులతో చర్చలు జరిపేందు కు ఎందుకు ఆలస్యం చేస్తుందని ప్రశ్నించారు. వచ్చే ఏడాది మార్చిన నిలాఖరు నాటికి మావో యిస్టులు లేకుండా చేస్తామని అడవుల్లో రక్త పుటేరులు పారిస్తున్నారని,మావోయిస్టుల పేరి ట ఆదివాసీలను హింసిస్తూ బిజెపి కాల్చి చంపుతోందని మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరారు.

**ఏజెన్సీ ప్రాంతాలలో పెస చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి**

ఏజెన్సీ ప్రాంతంలో పెస చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఆదివాసీలకే దక్కా ల్సిన ఇసుక ర్యాంపుల్లో వారినే రేసింగ్ కాంట్రాక్టర్లు కూలీలుగా మారుస్తున్నారని,గిరిజన సం ఘాల మధ్య చిచ్చుపెట్టి కొందరు పబ్బం గడుపు కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇసుక ర్యాంపుల పేరుతో ఇబ్బడి ముప్పడిగా వందల కోట్లు దండు కొంద ని,అలాంటి పరిస్థితులు ఈ ప్రభుత్వంలో రా కుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ భాష మాట్లాడుతూ స్థానిక సమ స్యల ఎన్నికలకు అంతా సిద్ధంగా ఉండాలని, గ్రామ గ్రామాన కమ్యూనిస్టు పార్టీని బలంగా ముందుకు తీసుకెళ్లి జరగనున్న స్థానిక ఎన్నిక ల్లో సిపిఐ ప్రాతినిధ్యం ఉండేలా ఇప్పటినుండే ప్రణాళికలు రచించాలని అన్నారు. చట్టసభల్లో ప్రజాప్రతినిధులుగా కమ్యూనిస్టులు ఉంటే ధై ర్యంగా ప్రజా సమస్యలపై ప్రభుత్వాలను నిలదీ యడానికి అవకాశం ఉంటుందని,నేడు అసెం బ్లీలో ఉన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రజా సమ స్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కా రానికి కృషి చేస్తున్నారని చెప్పుకొచ్చారు. స్థానికు ఎన్నికలు వస్తున్నందున గ్రామాల్లోకి కొన్ని గుంట నక్కలు వస్తుంటాయని, ఆశలు చూపించి మనసులు మార్చి ఓట్లు దండుకో వడానికి ప్రయత్నం చేస్తుంటారని,అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రోజుకో పార్టీ మారుస్తూ పూటకో కండవాని కప్పుకొని డబ్బు ల కోసం కక్కుర్తి పడే అనేకమంది నాయకులు ఉన్నారని, కానీ నమ్మిన సిద్ధాంతం కోసం,ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నికార్స్ అయిన కమ్యూనిస్టులు కడదాకా ఎర్రజెండా తోనే ఉంటారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కల్లో ఇచ్చిన ప్రతి హామిని నిలబెట్టు కోవాల న్నారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు,భద్రాచ లం డివిజన్ కార్యదర్శి కల్లూరు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ స్థానికంగా నెలకొన్న సమ స్యలను పరిష్కరించాలని వలస ఆదివాసీల పిల్లలకు కుల ధృవీకరణ పత్రాలు,పోడు చేసు కుంటున్న భూములకు పట్టాలు అందజేయా లని,ఏజెన్సీలో సాగు,తాగు నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు అంశాలపై మహాసభలో తీర్మానం ప్రవేశ పెట్టారు. ఈ కార్యక్రమంలో నూపా పోతయ్య, నూప తిరుపతిరావు, పాలంచ రామారావు, పాలెం సత్యనారాయణ,నానిపల్లి భద్రం,కనితి మంగమ్మ, ఉప్పులూరి నాగరాజు,గుంజి మా ల్యాద్రి. పొడియం ఆదిలక్ష్మి,కాకర్ల అనసూయ, కోడిరెక్కల రాజారావు,ఆంద్రు,వామనరావు, చల్లా.లక్ష్మీ నారాయణ,కోటి. ముత్యాల రావు, ఉప్పులూరి వెంకట నర్స మ్మ, కల్లూరి సీతారా ములు, కట్టం నాగేశ్వరరావు, కట్టం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి శిక్షణ తరగతి

**నీళ్ల విరోచనాలు వాంతుల నుండి రక్షించే రోట వైరస్ వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించిన వరంగల్ డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు**



**వరంగల్ ప్రజాదర్బార్ జూన్ 10** నోటి ద్వారా ఇచ్చే రోట వైరస్ వ్యాక్సిన్ ద్వారా తీవ్ర నీళ్ల విరోచనాలు వాంతులు తగుముఖం పడుతుందని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు అన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సమావేశ మందిరంలో డి ఎం హెచ్ ఓ అధ్యక్షతన జరిగిన తీవ్ర నీళ్ల విరోచనాలు వాంతులు నుండి కాపాడే రోటా వైరస్ వ్యాక్సిన్ గురించి డాక్టర్లకు, సూపర్వైజర్ ఆఫీసర్స్, ఫార్మసీ ఆఫీసర్స్, నర్సింగ్ ఆఫీసర్స్ శిక్షణ అందజేశారు ఈ శిక్షణను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. నోటి ద్వారా ఇచ్చే ఒక రోటా వైరస్ వ్యాక్సిన్ ఒక్క వాయల్లో 2 డోసేస్ ఉంటాయి. బిడ్డ పుట్టిన 6 , 10,14 వారాల వయసులో ఈ వ్యాక్సిన్ ఇస్తారు. తీవ్ర నీళ్ల విరేచనాలు వాంతులు, జ్వరం, కడుపునొప్పి, మూత్ర విసర్జన తగ్గడం, బరువు తగ్గడం లాంటి వాటిని నిరోధించడం కోసం రోటా వైరస్ వ్యాక్సిన్ చాలా ఉపయోగపడుతుందని వ్యాధి నిరోధిక టీకా నిల్వల కోసం మరియు పంపిణీ కోసం రూపొందించిన ఈవిన్ నెట్వర్క్(%వఎ×చీ%) పోర్టల్ గురించి పైన శిక్షణ ఇవ్వడం జరిగింది. జిల్లాలో అర్హత కలిగిన వారందరికీ వ్యాక్సిన్ ఇచ్చి వ్యాధులు రాకుండా చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆచార్య, డాక్టర్ విజయకుమార్ ,డాక్టర్ అర్చన, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాప్రభుత్వంలో పేదల సొంతింటి కల సహకరం

**ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**టేకులపల్లిలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలు పంపిణీ**



టేకులపల్లి, జూన్10, ప్రజాదర్బార్: పేదల సొంతింటి కలను సహకరం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం టేకులపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడారు. గత ఐదేళ్లుగా పేదోడి సొంతింటి కల కలలాగే మిగిలిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మొదటి విడతలో పేర్లు రానివారు నిరాశ చెందవద్దని, ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ ప్రక్రియ విడతల వారీగా ఉంటుందని, మిగిలిన లబ్ధిదారులు నిరాశ చెందకుండా మీ మండల కమిటీకి సహకరించాలని కోరారు. మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, తహసీల్దార్ వీరభద్రం, ఎంపీడీవో జక్కుల గాంధీ, టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్, బోడు ఎస్ఐ శ్రీకాంత్, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బాణోత్ రాంబాబు, టేకులపల్లి మండల అధ్యక్షుడు భూక్య దేవా నాయక్, సొసైటీ డైరెక్టర్ ఉల్లోజి ఉదయ్, లక్కినేని శ్యామ్, నాయకులు ఈది గణేష్, మొకాళ్ళ పోషాలు, మూడ్ సంజయ్, ఇస్లావత్ రెడ్యా నాయక్, బాణోత్ భద్రు, బోడా మంగిలాల్ నాయక్, బుర్రా ధర్మయ్య గౌడ్, గడ్డం మధు రెడ్డి, రావూరి సతీష్, భూక్య సర్దార్, బాణోత్ రవి, మైనార్టీ నాయకులు మొహ్మద్ అఫ్రోజ్, బొడ్డు అశోక్, ధర్మ, రేఖా శివాజీ యాదవ్, యువజన కాంగ్రెస్ నేతలు భూక్యా ఈశ్వర్, మూడ్ గణేష్ పాల్గొన్నారు.



# ముంపు బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**ఎమ్మెల్యే బాలు నాయక్**

**భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం**



**దేవరకొండ, జూన్ 10, (ప్రజాదర్బార్):**
దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దగట్టు, అమ్మభవాని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల కింద భూములను కోల్పోయిన రైతులకు, నక్కలగండి ప్రాజెక్టులో ముంపునకు గురవుతున్న వారికి పునరావాసం కొరకు చింతపల్లి గ్రామంలో నిర్మించనున్న ఆర్ అండ్ ఆర్ కాలనీ కోసం సేకరించిన భూముల రైతులకు ప్రభుత్వం అందిస్తున్న నష్టపరిహార చెక్కులను లబ్ధిదారులకు రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ప్యాకేజ్ ద్వారా భూ నిర్వాసితులకు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా వారి జీవనోన్నతికి అవసరమైన సహాయ సహకారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పెద్దగట్టు, అంబా భవాని, నక్కలగండి ప్రాజెక్టు వంటి అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రాని ప్రగతి దిశగా ముందడుగు వేయిస్తాయని, ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రభావితమైన ప్రజల హక్కులు, జీవన ఉపాధితో పాటు నష్టపోకుండా చూసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేశారు. భూమి కోల్పోయిన వారికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా కొత్త జీవనశైలిని ఏర్పరచుకునే అవకాశం కల్పించడం, సమగ్ర పునరావాస పథకాలు అందించడం జరుగుతుం దన్నారు. ఈ ప్యాకేజ్ ద్వారా భూ నిర్వాసితుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కీలక కార్యక్రమం న్యాయబద్ధతతో కూడిన అభివృద్ధి పునాది వేస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. భూ నిర్వాసితుల కష్టాలను పరిష్కరించడంలో కీలక భూమిక పోషిస్తుందని, నిధుల పంపిణీ సమయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ పథకం విజయవంతం కావడంలో ప్రతి ఒక్కరి సహకారం ముఖ్యమని, ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహాయపడతామని హామీ ఇచ్చారు. నక్కలగండి ప్రాజెక్టు రిజర్వాయర్ ముంపు నిర్వాసితులు అధైర్యపడవద్దని ప్రభుత్వం పరిహారం అందిస్తుందని అన్నారు. భూములు కోల్పోయి నష్టపరిహారం రాని రైతులకు, భూనిర్వాసితులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం, పునరావాసం కల్పిస్తుందని అన్నారు. అనంతరం నియోజకవర్గంలో నిర్మాణ దశలో ఉన్న వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టు పనుల పురోగతిపై వివిధ దశల్లో ఉన్న భూ సేకరణ పనుల పూర్తికి ఫారెస్ట్ అనుమతులు తదితర అంశాలపై క్యాంప్ కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, ఫారెస్ట్ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఎస్.సీ. భద్రు, ఇ.ఇ నెహ్రూ నాయక్, రాములు నాయక్, యాదన్ కుమార్, సత్యనారాయణ, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మోడీ పాలన ఒక స్వర్ణ యుగం

**బిజెపి కార్యవర్గ సభ్యుడు**

**కన్నబోయిన ఓదెలు**

**హుజురాబాద్/ ఇల్లందకుంట ప్రతినిధి, జూన్ 10 (ప్రజాదర్బార్):**
మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల స్వపరిపాలన ప్రజాసేవ పట్ల సంకల్పం కృషి ఒకస్వర్ణ యుగం అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కన్నెబోయిన ఓదెలు అన్నారు. ఇల్లందకుంట మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు 11 ఏళ్ల స్వప్ పరిపాలన, భవిష్యత్తు కార్యాచరణ పై కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి




మాట్లాడుతూ మోడీ పాలనలో భారత అభివృద్ధి స్వావలంబన వైపు వేగంగా పురోగమిస్తుం దని అన్నారు దేశ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకు రావడం ద్వారా భారతదేశాన్ని ప్రతి రంగంలోనూ నంబరవన్‌గా మార్చే ప్రయాణం కొన సాగుతుందని అన్నారు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం దృఢ సంకల్పంతో సహకారమైన అనేక లక్ష్యాలు ఆర్టికల్ 370 ,కోట్ల మంది భారతీయుల చిరకాల స్వప్నం రామ మందిరం నిర్మాణం అని అన్నారు ఆపరేషన్ సింధూరం చారిత్రాత్మక విజయం సాధించిన నేపథ్యంలో శక్తివంతమైన భారత దేశంలో చూసి యావత్ దేశం గర్విస్తుందని కొని యాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆరెల్లి శ్రీనివాస్. గుత్తికొండ రాంబాబు. కొత్త శ్రీనివాస్. అబ్బిడి తిరుపతిరెడ్డి. కందాల రాజేందర్. తాళ్ల పాపిరెడ్డి. మురారి గోపాల్. మట్ట పవన్ రెడ్డి. చదువు సాయి రెడ్డి .జోడు సంపత్. ఇరువాల రమేష్. బైరెడ్డి తిరుపతిరెడ్డి. ఉప్పల రమేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో ప్రజల భూ సమస్యలు దూరం

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**పటాన్ చెరు, జూన్ 10, (ప్రజాదర్బార్):**
నూతన భూ భారతి చట్టం అమలుతో ప్రజల భూ సమస్యలకు పరిష్కారం కక్కుతుందని జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరు పేర్కొన్నారు. పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామంలో మంగళవారం నిర్వహించిన భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిశీలించారు. ఈ సందర్భంగా చేపట్టిన గ్రామ రెవెన్యూ సదస్సుకు హాజరైన రైతులు, ప్రజల భూ సమస్యల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రజల భూ సమస్యల దరఖాస్తులను తీసుకొని, వారికి రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. భూ భారతి చట్టాన్ని అనుసరించి ప్రజల భూ





సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి స్వీకరించిన భూ సమస్యలకు సంబంధించిన వివరాలను రిజిస్టర్లలో అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. సహాయ కేంద్రం (హెల్ప్ డెస్క్)ను పర్యవేక్షించి, పలు వివరాలపై ఆరా తీశారు. జూన్ 20వ తేదీ వరకు జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో భూ భారతి అవగాహన సదస్సులు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, తహసిల్దార్ రంగారావు, ఎంపీడీవో యాదగిరి, ఎంపీఓ హరిశంకర్, రుద్రారం మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మన్నె రాజు, రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**స్థానిక సంస్థల జిల్లా**

**అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**

**యాదాద్రి(భువనగిరి) జూన్ 10 (ప్రజాదర్బార్)**
ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసుకునేలా చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం చౌటుప్పల్, నారాయణ పూర్, మండలాలకు ఇందిరమ్మ ఇండ్లకు సంబందించి రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల పనులపై అధికారులతో సమీక్షించారు. గ్రామంలో ఇండ్ల నిర్మాణం పనులు ఎలా జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. అదనపు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన




ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం గా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల నిర్మాణాలకు విడతల వారిగా 5 లక్షల రూపాయలను అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం నిధులు అందిస్తున్నందున లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. నిర్మాణపు పనులను వేగవంతంగా పూర్తి అయ్యేవిధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాల్సిందిగా ఆదేశించారు. తక్కువ ఖర్చుతో ఇళ్ల నిర్మాణ విధానాన్ని లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని హౌసింగ్ అధికారులకు ఆదేశించారు. ఇళ్ల నిర్మాణం 400 నుంచి 600 చ.అ.లోపు నాణ్యతతో,తక్కువ వ్యయంతో పూర్తి చేయాలనీ లబ్ధిదారులకు తెలియజేయా లన్నారు. లబ్ధిదారులకు మొదటి విడతగా లక్ష రూపాయల నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ యాప్ లో నమోదు చేస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం వెంటనే అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. నిర్మాణ దశలను బట్టి దశల వారీగా లబ్దిదారులకు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమ చేయడం జరుగుతుందని అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి, యం పి డి ఓ, హౌసింగ్ పిడి విజయ సింగ్, సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సుల

# అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**




**కామారెడ్డి జిల్లా ప్రజాదర్బార్ ప్రతినిధి జూన్ 10**
మంగళవారం దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవిన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నా రైతులతో మాట్లాడి చాలా కాలంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యల పరిష్కరించడం కోసమే ప్రభుత్వం భూభారతి ఆర్ఓఆర్ చట్టం తీసుకు వచ్చిందని ఎలాంటి భూ సమస్యలు ఉన్న రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. దరఖాస్తుల పరిష్కారానికి రెవెన్యూ సిబ్బంది చేస్తున్న కసరత్తును పరిశీలించి రెవెన్యూ సదస్సులలో రైతులు పెట్టుకునే ప్రతీ ఒక ప్రత్యేకతను కలిగి ఉంటుంది కాబట్టి ప్రతి అర్జీని మరియు ఆ అర్జీకి సంబంధించిన భూ వివరాలను రెవెన్యూ రికార్డులలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. దరఖాస్తులన్నింటిని కచ్చితంగా ఆన్లైన్లో పొందుపరిచాలని, ఆలస్యం చేయకుండా అవసరమైన వారికి నోటీసులు జారీ చేసి సాదా బైనామ, సీలింగ్, సర్వేనెంబర్, భూవిస్తీర్ణంలో మార్పులు, చేర్పులు, లావని పట్టా అన్ని రకాల భూ సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించేలా పనిచేయాలని తాసిల్దార్ సుధాకర్ మరియు రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకునేలా చూడాలని, ఇంకా ప్రారంభించని ఇండ్ల నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించేలా చూడాలని ఎంపీడీవో ప్రవీణ్ ను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా లబ్ధిదారులు ఉచితంగా ఇసుకను తీసుకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఆర్డిఓ వీణ, మండల ప్రత్యేక అధికారి జ్యోతి పాల్గొన్నారు.

# చెరువులో డ్రైనేజీని వేస్తున్న హెచ్‌ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ సిబ్బంది

**అడ్డుకున్న స్థానికులు**

**హిందూ స్మశాన వాటిక నుండి చెత్త డంపింగ్ యార్డు తొలగించాలని చెత్త వాహనాల అడ్డగింపు**

**అల్వాల్, జూన్ 10 (ప్రజాదర్బార్) :**
చెరువుల శుద్ధి సుందరీకరణ చేపడతామని ప్రభుత్వం ఓ వైపు చెబుతుంటే.. అల్వాల్ మచ్చ బొల్లారంలోని మోత్కులకుంట చెరువులో హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ బి సిబ్బంది డ్రైనేజీని ట్యాంకర్ లో తీసుకువచ్చి వదులుతున్నారని మంగళవారం స్థానిక కాలనీ మహిళలు ఆందోళన చేశారు. చెరువుల శుద్ధి చేపడుతున్న ప్రభుత్వం తీరుకు ఇక్కడి అధికారులు వ్యతిరేకంగా పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మచ్చ బొల్లారం పరిధిలోని హిందూ




స్మశానవాటికలు డంపింగ్ యార్డ్ తొలగించాలని చెత్త వాహనం అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో, డ్రైనేజీ వాహనము చెరువులో పోయడానికి రావడం గమనించి అడ్డుకున్నట్టు వారు తెలిపారు. హిందూ స్మశానవాటికలు 15 రోజులలో ప్రేమిస్తామన్న అధికారుల ఇప్పటివరకు ప్రయత్నం లేకపోగా.. నిర్మాణాలు కొనసాగుతున్నాయని, చెత్త వాహనాలు ఎక్కువయ్యాయని వెల్లడించారు. ఎట్టి పరిస్థితుల్లో హిందూ స్మశాన వాటికలో నుండి డంపింగ్ యార్డ్ తొలగించాలని కోరుతున్నామని అన్నారు. డంపింగ్ యార్డ్ తొలగింపుకు నిరసనలు ర్యాలీలు దీక్షలు నిర్వహిద్దామంటే పోలీసులు అనుమతి ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ముత్తు కోపంలోనే ఉండాల..? ఎవరికి వాళ్లం కాలనీ కాళీ చేసి వెళ్లిపోవాల అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.? ఇప్పటికైనా పాలకులు ప్రభుత్వ అధికారులు హిందూ స్మశానవాటిక లో నుండి చెత్త డంపింగ్ యార్డు తొలగించాలని కోరుతున్నట్లు వెల్లడించారు. పోలీసులు వచ్చి ఆందోళన సద్దుమణిగింప జేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# వడ్డీ శాతం తగ్గుదలపై ఏఐటీయూసీ ఆందోళన

**మంచిర్యాల ప్రతినిధి, జూన్10(ప్రజాదర్బార్)**
సింగరేణి కాల్ ఇండియా కార్మికుల భవిష్య నిధి పై ఉన్న వడ్డీ శాతాన్ని తగ్గించడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని శైలేంద్ర సత్యనారాయణ అన్నారు. మందమర్రి ఏరియా కేకే 5 గనిని సందర్శించిన గుర్తింపు కార్మిక సంఘం మందమరి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ. సింగరేణి ఉద్యోగులకు 12% జీతం రికవరీ చేస్తారని అలాగే 12% యాజమాన్యం కల్పిస్తుందని వాటిపై వడ్డీ గతంలో 8.5% గా ఉన్నదానిని 8శాతం చేశారని ఇప్పుడు 7.6% కు తగ్గించారని భూగర్భం లోకి వెళ్ళి బొగ్గు తీస్తూ దేశానికి వెలుగులు అందిస్తున్న కార్మికులకు వడ్డీ శాతం తగ్గించడం చాలా దారుణమని వెంటనే వడ్డీ శాతం పెంచాలని అలాగే కేకే 5 గనిలో యాజమాన్యం మాన్ పవర్ లేదంటూ కార్మికులపై పని భారాన్ని మోపడాని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని. శ్రమదానం పేరిట కార్మికుల శ్రమ దోపిడీ చేయడానికి సహించబోమని పని ప్రదేశాలలో వెంటిలేషన్ గాలి సరఫరా పరిసరలో సౌకర్యాలు మెరుగుపరచుకుంటే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్ ఏరియా నాయకులు ఎగ్గెడి రాజేశ్వరరావు గాండ్ల సంపత్ అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి ప్రేమ్ లాల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అనర్హులకే ఇందిరమ్మ ఇండ్లు

**కలెక్టర్ కు వినతి పత్రం అందజేత**

**ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్, జూన్ 10 (ప్రజాదర్బార్) :**

జిల్లా వ్యాప్తంగా అర్హులకు ఇవ్వకుండా అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్ ములుగు జిల్లా కలెక్టర్ కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు ఇంటి స్థలం ఉన్న వారికి ఇవ్వకుండా భూములు ఉన్నవారికి ఇండ్లు ఉన్నవారికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినారని అసలైన నిరుపేదలై ఉండి ఇంటి స్థలం ఉన్న వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదని ముంజాల బిక్షపతి గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. అనర్హులకు ఇచ్చిన ఇండ్లను వెంటనే రద్దు చేయాలని, పారదర్శకంగా అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ముంజాల బిక్షపతి గౌడ్ అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రం ఇచ్చి ఒక్కో లబ్ధిదారుని దగ్గర 40 వేల నుంచి 50 వేల వరకు డబ్బులు తీసుకొని ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు. అన్ని వర్గాల ప్రజలు ఓట్లు వేస్తేనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఒక్క కాంగ్రెస్ కార్యకర్తలు ఓట్లు వేస్తే అధికారంలోకి రాలేదు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు బడుగు బలహీన వర్గాల ప్రజలు రాజకీయాలకతీతంగా ఓట్లు వేస్తేనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. ప్రజా పాలన అంటూనే ప్రజలకు ద్రోహం చేస్తున్నారు, ప్రజలకు న్యాయం చేయడం లేదు ఇందిరమ్మ ఇండ్లలో కనీసం గ్రామ సభ కూడా నిర్వహించడం లేదు గ్రామసభ తీర్మానం లేకుండానే ఒంటెద్దు పోకడలతో ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు ఇందిరమ్మ ఇండ్లు పెట్టుకుంటున్నారు అధికారం మాదే అని మేము చేసిందే వేదం అనుకుంటే ప్రజలు తిరగబడతారు రోడ్ల మీదకి ఎక్కవలసిన పరిస్థితి వస్తుంది ఇప్పటికే చాలా ప్రాంతాలలో ప్రజలు తిరగబడుతున్నారు ప్రజాపాలనంటే ప్రజల నిర్ణయానికి కట్టుబడి పని చేయాలి ప్రజా వ్యతిరేకం చేయరాదు ప్రజాపాలనంటే ప్రజలదే అంతిమ తీర్పు ఇవేమీ పాటించకుండా పేరుకు మాత్రం ప్రజా పాలన అంటూ ఉద్యమకారుల కుటుంబాలను కూడా కనీసం గుర్తించడం లేదు పక్క ఇంటి స్థలం ఉన్న వారిని బీదవారిని నిరుపేదలను గుడిసెలు ఉన్నవారికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి లేనిచో ప్రజల తిరుగుబాటు తప్పదు ఇప్పటికైనా ప్రతి గ్రామంలో రాజకీయ జోక్యం లేకుండా అధికారులచే విచారణ జరిపి అనర్హుల జాబితా తొలగించి అర్హుల జాబితాను తయారు చేయాలని కలెక్టర్ ను కోరారు. మంత్రి సీతక్క నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లలో అవినీతి అక్రమాలు జరిగాయని మంత్రి కూడా ఒక ఉద్యమ నాయకురాలు కనీస ఉద్యమ నాయకులను ఉద్యమ నాయకుల కుటుంబాలను గుర్తించకపోవడం చాలా బాధాకరమైన విషయమని ముంజాల అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు గ్రామసభ ప్రకారమే రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇల్లు ఎంపిక చేయాలని ముంజాల బిక్షపతి గౌడ్ పేర్కొన్నారు.

## విద్యాసంస్థలను జూన్ 12న పునః ప్రారంభానికి సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్**



**కామారెడ్డి జిల్లా ప్రజాదర్బార్ ప్రతినిధి జూన్ 10**

మంగళవారం జిల్లా కలెక్టర్ దోమకొండ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల, వసతి గృహం, భోజనశాల,నివాసం, స్టోర్ రూం, మరుగుదొడ్లను పరిశీలించారు. విద్యాలయ ఆవరణలో మొక్క నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి సెలవులలో విద్యార్థులు లేకపోవడం మూలంగా ఉపయోగించకపోవడంతో తరగతి గదులు, వసతి గదులు, భోజనశాల, మరుగుదొడ్లు, విద్యాలయం ఆవరణ కొంచెం దుమ్ము, ధూళి, చెత్తతో ఉంటాయని సిబ్బందితో మొత్తం క్లీన్ చేయించాలని, విద్యాలయం ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి మొక్కలు నాటాలని, వాటర్ ట్యాంకులను పరిశుభ్రంగా కడిగించి ఎక్కడ లీక్ లేకుండా పైపుల ద్వారా అన్ని అవసరాలకు ఉపయోగపడేలా సిద్ధం చేయాలని, డార్మెటరీ పైన డోమ్ పైకప్పు గాలితో దెబ్బతిన్నందున సరి చేసి వర్షం నీరు దార్మట్ లో పడకుండా చూడాలని, విద్యార్థుల ఆహారం కోసం ఉపయోగించే సరుకులను నాణ్యమైన వాటిని వాడాలని కళాశాల ప్రిన్సిపాల్ చైతన్య ను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జూన్ 12 న విద్యాసంస్థల పునః ప్రారంభం ఏర్పాటు చేయాలని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల జోనల్ ఆఫీసర్ పూర్ణచంద్రరావును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జ్యోతి, డీఎస్సీడివో వెంకటేష్ ఎంపీడీవో ప్రవీణ్, గురుకుల విద్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# ఇష్టపడి చదవండి లక్ష్యాన్ని సాధించండి

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సేవలు అభినందనీయం**

**- బంగారు భవిష్యత్తుకి ఇంటర్మీడియట్ అత్యంత కీలకం**

**- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి**

**- ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని ఐపీఎస్ కి ఎంపికయ్యా**

**- చదువుతో పాటు అన్ని అంశాలపై అవగాహన పెంపొందించుకోండి**

**- సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్**

**- ప్రతిభకు పట్టాభిషేకం చేయడం నా పూర్వజన్మ సుకృతం**

**- ఎడ్యుకేషనల్ హబ్‌గా తీర్చిదిద్దడమే నా ధ్యేయం**

**- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**




**పటాన్ చెరు, జూన్ 10, (ప్రజాదర్బార్):**

విద్యార్థి జీవితంలో లక్ష్యం అనేది అత్యంత కీలకమని.. ఇష్టపడి చదివితే సాధించలేనిది ఏదీ లేదని..చదువు అనే ఆయుధం ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ ఫంక్షన్ హాలులో.. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి వార్షిక ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులకు నగదు పురస్కారాల పంపిణీ





కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కుమార్, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై.. పురస్కారాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో.. జిల్లా కలెక్టర్ క్రాంతి మాట్లాడుతూ.. పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహిస్తూ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపిన వెంటనే సంతోషం వ్యక్తం చేసి.. కార్యక్రమానికి హాజరు కావడం జరిగిందని తెలిపారు. తాను విద్యార్థి దశలోనే కలెక్టర్ కావాలన్న లక్ష్యం ఏర్పరచుకొని.. అందుకు అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకుని.. లక్ష్యాన్ని సాధించానని విద్యార్థులకు వివరించారు.

లక్ష్య సాధనలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కో వడంతో పాటు.. నిరాశ నిస్పృహాలు సైతం ఎదురయ్యాయని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి.. విద్యార్థుల సంక్షేమానికి స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేస్తున్న సేవలను ఆమె ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ఇటీవల 30 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు సమాజంలోని అన్ని అంశాలపై అవగాహన పెంపొందించు కోవాలని కోరారు. బీహార్ రాష్ట్రంలోని ఓ నిరుపేద కుటుంబం నుండి వచ్చిన తాను ఐపీఎస్ సాధించాలన్న లక్ష్యంతో విద్యార్థి దశ నుండే ప్రణాళికాబద్ధంగా చదువుతూ లక్ష్యాన్ని సాధించానని తెలిపారు. కల కలగా మిగిలిపోకూడదని.. దాని సాధనకు నిరంతర కృషి అవసరమని తెలిపారు. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మినీ ఇండియా గా పేరుందిన పటాన్ చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో అత్యధిక శాతం నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్న లక్ష్యంతో.. గత దశాబ్ద కాలంగా ప్రతి ఏటా పదవ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణులచే మోటివేషనల్ తరగతులు నిర్వహించడంతోపాటు పరీక్షల సమయంలో పరీక్ష సామాగ్రిని అందిస్తూ వారికి తోడుగా నిలుస్తున్నామని తెలిపారు. పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన. విద్యార్థినీ విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేస్తూ వారిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ పాఠశాలలకు చెందిన 450 మంది విద్యార్థులకు మొదటి బహుమతి 3 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి రెండు వేల రూపాయలు, తృతీయ బహుమతి ఒక వెయ్యి రూపాయల చొప్పున తొమ్మిది లక్షల రూపాయల నగదు పురస్కారాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు నగదు పురస్కారాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# బ్యాట్మెంటన్ విజేతలను అభినందించిన ఐటీడీఏ పీవో బి.రాహుల్

**భద్రాద్రి కొత్తగూడెం**
**జూన్ 10 ప్రజా దర్బార్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు ఈనెల 7,8 వ తేదీలలో జరిగాయి. బ్యాడ్మింటన్ పోటీలలో భద్రాచలం కు చెందిన కె ఎన్ ఆర్ బ్యాడ్మింటన్ అకాడమి కి సంబం ధించిన కొంతమంది యువకులు పాల్గొన్నారు. అందులో అండర్ 15 డబుల్స్ విభాగంలో తుషార్ మానస్ మరియు జి.కుశాల్ ద్వితీయ బహుమతి సాధించగా అదే అకాడమికి చెందిన నితిన్ మరియు తుషార్ మానస్ లు అండర్ 17 డబుల్స్ విభాగంలో ద్వితీయ బహు మతి సాధించారు.అలాగే అండర్ 19 డబుల్స్



విభాగంలో నితిన్ మరియు మోహిత్ ద్వితీయ బహుమతి సాధించారు. వీరందరూ సీతారామ ఆఫీసర్స్ క్లబ్ షటిల్ ఇండోర్ స్టేడి యంలో కెఎన్ఆర్ బ్యాడ్మింటన్ అకాడమీకి చెందిన క్రీడాకారులు మరియు ఇద్దరు యువ కులు సంతోష్ అండ్ ఆనంద్ మెన్స్ విభాగంలో ద్వితీయ బహుమతి సాధించారు. వీరందరినీ బ్యాడ్మింటన్ కోచ్ నాగరాజు,ఎస్,ఎస్,ఎస్ ఆర్ ఓ సి క్లబ్ సీనియర్ క్రీడాకారులు, మరియు పట్టణ ప్రముఖులు అభినందించడం జరిగినది.




## టీపీసీసీ ఉపాధ్యక్షుడిగా గాలి అనిల్ నియామకం

**టిపిసిసి అధ్యక్షుడు మహేష్, సీఎం ముఖ్య సలహాదారుడు**

**నరేందర్ రెడ్డిని కలిసిన గాలి**



**పటాన్ చెరు, జూన్ 10, (ప్రజాదర్బార్):**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గాలి అనిల్ కుమార్ టీపీసీసీ ఉపాధ్యక్షుడుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్, ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారుడు వేం.నరేందర్ రెడ్డిలను మంగళవారం గాలి అనిల్ కుమార్ హైదరాబాదులో ఇరువురిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి, తన నియామకానికి సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నూతన బాక్సుడ్రైన్ పనుల ప్రారంభం

**ఈస్ట్ ఆనంద్ బాగ్, జూన్ 10( ప్రజా దర్బార్)**

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని సత్తి రెడ్డి నగర్ లో 1 కోటి 25 లక్షల రూపాయల వ్యయంతో బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, డివిజన్ పెండింగ్ లో ఉన్న పనులను మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హనుమంతరావు సహకారంతో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బల్వంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ కుమార్, తిరుపతి రెడ్డి, ప్రకాష్, లక్ష్మీ,హేమా, కుమార్, రాములు గౌడ్, మహేష్,సంజీవ్ యాదవ్, విజయ్, జలంధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, కిషోర్ పాల్గొన్నారు.



Publisher, Printer, Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39 Medchal Malkajgiri District, Telangana State., RNI No. 52925/94, EDITOR : GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax : 040-27201814, Cell: 9440391525, E-mail : prajadarbar94@gmail.com